
**Telugu Jyothi** **తెలుగు జ్యోతి**

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com March – April 2012



****************************************************************************************************

**Important Message**

If you are getting Telugu Jyothi hard copy it takes a few days to weeks to reach you as it is sent by bulk mail.

You can access the latest magazine immediately from http://www.telugujyothi.com

If you are happy with the online magazine which will be delivered by email as soon as it is ready and do not need the hard copy, let us know by email to IT@TFAS.NET providing your name and address. Thanks. -- Editor

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome** **Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

## PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM
LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH
AGE GROUPS : 8 YEARS & ABOVE

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 29 సంచిక: 2

మార్చి – ఏప్రియల్ 2012



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
president@tfas.net

**Vice-President**
***N. Manohar Rao***
5804 Schindler Dr. South
Monmouth Jct. NJ 08852
(732) 208-4389
vicepresident@tfas.net

**Secretary**
***Srinivasarao Gandi***
208 Margaret Ct.
South Plainfield, NJ 07080
(732) 221-8017
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Bindu Madiraju***
(732) 609-1836
events@tfas.net

**Youth Services**
***Kanaka Tatikola***
(908) 720-5050
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Satya Nemana***
(732) 762-7104
info@tfas.net

**Community Affairs**
***Ramesh Chandra***
(732) 900-2109
community@tfas.net

**Advisors**
***Dr. Satyaveni Rao***
***Mr. Damodar Gedala***
***Dr. Murty Bhavaraju***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors:** **Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.


## మామాట

క్షణశ కణశ్చైవ విద్యా మర్ధంచ సాధయేత్
క్షణ త్యాగే కుతో విద్యా కణ త్యాగే కుతో ధనం

విద్యనీ, ధనాన్ని సంపాదించాలనే వాళ్ళు ఒక్క క్షణాన్నీ , ఒక్క కణాన్నీ ( అంటే పైసా అనుకోండి ) వృధా చెయ్యరు . ఎందుకంటే క్షణాలు కలసి నిమిషాలు, గంటలు రోజులు గా మారుతాయి. అల్లాగే పైసలు రూపాయిలుగా కూడ బడతాయి. ఇదెందుకు చెప్పాల్సి వచ్చిందంటే - గత శుక్రవారం న్యూయార్క్ మేయర్ గారు ఒక టాక్ షో లో మాట్లాడుతూ "నలభయ్ ఏళ్లక్రితం ఇంత టెక్నాలజీ లేదు , ఇంటికి ఒక్కళ్ళే పనిచేసేవారు . ఇప్పుడు చాలా కుటుంబాల్లో భార్యా భర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు పైగా బోల్డు కంప్యూటర్లు , టెలిఫోన్లు, ఇంటర్నెట్ వగయిరా వచ్చాక కూడా మన వుత్పాదకత ఎందుకు పెరగట్లేదు" అవటా అని ఆశ్చర్యపోయారు. నేను నా అఖండమయిన తెలివితేటల్ని ( అని నేననుకుంటానని గమనిక) వుపయోగించి కనుక్కున్నదేవిటంటే నలభయ్ ఏళ్లక్రితం తలతిప్పకుండా ఒఖడు చేసే పనిని - ఇప్పుడు ఈ ఐపాడ్ లు, ఫేస్ బుక్కులు, అడ్డమయిన ఇంటర్నెట్ సైట్లు చూసుకుంటూ ఇద్దరో, నలుగురో చేస్తున్నారు అని. ఈ టెక్నాలజీ బాగానే ఉందికాని , వుపయోగాని కొచ్చేసరికి గంటలకి గంటలు కాలహరణం జరుగుతుందేమో అనిపిస్తుంది. ఒక పేజీనించి మరో పేజీకి ఒకలింకు నించి మరో లింకుకి. రోజంతా ఫేస్ బుక్కు మీద, ఇంటర్నెట్ మీద గడిపితే మిగతా పన్లు ఏం గాను. మనకి ఒళ్ళు తెలిసే సరికి పోద్దుగూకుతుంది. ఇంకా వుత్పాదకత

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From TFAS – President Anand Paluri | 5 |
| Trimurthy Day – Girija Kolluri | 6 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాధం | 8 |
| పోతన భాగవతం - డా. అపర్ణ యేలురిపాటి | 13 |
| పూవులతోట - కామేశ్వరి భమిడిపాటి | 15 |
| దేశములో..అక్షరాస్యత - డా. గవరసాన సత్యనారాయణ | 17 |
| జీవ స్పర్శ - శారదా పూర్ణ | 21 |
| అప్పులూ-ఆప్తులూ - నిడదవోలు మాలతి | 26 |
| నందన - వేమూరి వెంకట రామనాధం | 30 |
| ఓ ఉగాదీ నీకు స్వాగతం - దూపాటి శేషుకుమారాచార్యులు | 31 |
| ఆనంద 'నందనం' - శ్యామల కల్లూరి | 31 |
| హౌస్ వైఫ్ - శ్యామలాదేవి దశిక | 32 |
| కొలను గట్టున - డా. వైదేహి శశిధర్ | 36 |
| ప్రవాసాంధ్ర స్త్రీలసాహిత్యము-స్త్రీల రచనలు శ్యామల కల్లూరి | 37 |

**Cover:** పంచాంగ శ్రవణం - కామేశ్వరి భమిడిపాటి


ఎక్కడ. ఇప్పుడు అర్ధమయింది నాకు ఏ పనిచేయ్యలన్నా సమయం ఎందుకు వుండట్లేదో. మీరందరూ మాత్రం మీ ఫేస్ బుక్కు మీద వున్నప్పుడో , ఇంటర్నెట్ పేజీలు తిప్పుతున్నప్పుడో మీకు **తెలుగు జ్యోతి పీడీఎఫ్ రూపం లో విద్యుల్లేఖ ద్వారా, లేక అంతర్జాలం గొలుసు ద్వారా పొంద గోరుతున్నారో** దయచేసి తెలియ జేయండి. అల్లాగే తెలుగు జ్యోతికి ఫేస్ బుక్కు వుంటే బావుంటుందా, వగైరా . వాటితో పాటు తెలుగు జ్యోతి మీద మీ అభిప్రాయలు కూడా ...

**భవదీయుడు దివాకర్ పేరి**


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



తెలుగు కళా సమితి తరఫున మీ అందరికీ నందన నామ సంవత్సర శుభాకాంక్షలు.

When I wrote this note, the final arrangements for the April 7th Annual Ugadi function were underway with festive atmosphere at home hosting guests and endless discussions on what to do, how to do and when to do. Every two months, these activities consumed a lot of time but gave immense pleasure to serve the community and the organization.

Well, this would be my last event as President of this great organization and I am extremely proud of our team's accomplishments over the past two years. I am keeping my fingers crossed and pray that the weather on Saturday will be more spring-like than winter.

Two years have gone-by in blink of an eye from the Ugadi function in 2010 to date. By the time you read this note, the new Board of Trustees would have taken charge on April 7th to move the organization on its continued journey to higher levels. Just like Ugadi పచ్చడి, I have experienced షడ్రుచులు during my tenure as the President but enjoyed every moment of it. This has been a great experience that can be applied to life moving forward. That was one of the reasons I strongly felt that I should give the opportunity to someone else and not continue. However, my services will be available to the "Organization of My Choice" as and when needed. One can serve the organization without holding an official title and assist the team that is in-place.

My father always told me that an organization should benefit from an individual not the other way around.  A byproduct of hard work can be recognition; but you don't work only for recognition. I believed in it and followed it. One thing I can assure is that this organization, like many others, needs very strong leadership to answer any questions raised either with good or not so good intention. I have complete confidence in our President elect to lead this team.

From a state-of-the-organization perspective, I am pleased to report that we have achieved many of the goals we set forth for the team two-years ago. The membership has grown with addition of over 150 members each year. Attendance at our events has also consistently crossed 1000, with the exception of a "natural disaster" like the October 2011 snow storm. Even then, we had over 650 people at our last Deepavali function while the state has declared a state of emergency. Financially, the organization is very strong and every year the events paid for themselves. We have collaborated with TANA, ATA, NATA and NATS as well as sister organizations such as TLCA and TAGDV to conduct various events and community services. Quality of the programs at TFAS is not only second to none but also set standards for other organizations. This is all accomplished due to hard work by many members, both in and out of the committee. I want to thank them all.

With the growth the organization has experienced and the recent dynamics of the local Telugu community, there is a need for updating the By Laws written over 27-years ago. We have appointed a new By Laws committee to evaluate the current By Laws, review By Laws of similar organizations, and proposed draft amendments and updates to our By Laws. The committee will start its work soon after the Ugadi function.  A quote by Thomas Jefferson "I am not an advocate for frequent changes in laws and constitutions. But laws and institutions must go hand in hand with the progress of the human mind. As that becomes more developed, more enlightened, as new discoveries are made, new truths discovered and manners and opinions change, with the change of circumstances, institutions must advance also to keep pace with the times.. "

There is some unfinished business for the future, which I thought we could accomplish. One of them is to get a permanent home for TFAS. This has been a complicated task needing extensive resources and dedication. While we made attempts to raise the required money, they haven't been successful. A financial model for successfully procuring and operating such facility has been created but that is as far as we got. Some out of the box thinking and creative fund rising techniques are needed to get the funds required to get a functional facility. I am sure the new Board of Trustees will consider this task and take some additional steps in that direction. The second item was to conduct more community service events; while we did a few we could have done more. We had several ideas such as health screening, blood drive, soup kitchens, etc. which can still be implemented by the dynamic incoming team. While this can be initiated by the trustees, greater support from the membership is needed.

In closing, I plead to the Telugu community to get involved in local community. I feel that if we want to be part of this society and be accepted, we should become a part of local social fabric. We can make a huge difference in our local community by getting involved in various committees and association at municipal, county, state and federal level. We need to seek a voice in the mainstream America, while preserving our heritage, culture and tradition. I intend to embark on this journey and suggest each of you to consider the same.

I wish the new Board of Trustees all the best and request each of you to extend a helping hand whenever you can be of help.

That's all folks……………………….

Your outgoing President ……

**Anand Paluri**

## Trimurthy Day

**-- Girija Kolluri**

TFAS conducted the most successful Annual Trimurthy Day once again with joint support from Hindu Temple & Cultural Society (HTCS), on March 18, 2012 at the Bridgewater Temple Community Center. A record breaking 300 children and adults participated in both vocal and instrumental musical compositions of the Trinity. Over 600 people attended, which was a reflection of hard work and dedication of TFAS and HTCS Trustees.

The excellent overall event planning was lead by Usha Akella, the TFAS Cultural Committee chair teaming up with Vice President Girija Kolluri, Secretary Manju Bhargava, and Simanthini Kautha, one of the founders of Trimurthy Day. HTCS provided the auditorium and the sound system, and also the priest for the event. Planning and coordination on HTCS side was by Bala Yalamanchi and Rakhee Makhijani, a perfect team who took care of all key aspects.

In true tradition, the day started with a *Puja* conducted by the temple priest Srihari Seshasai, followed by group singing of Aradhana Keertanas rendered by over 40 musicians. The main event had three segments each included a mini concert and recitals of student groups lead by their teachers.

Smt. Simanthini Kautha coordinated the artists for the three concerts dedicated to each of the Trimurthy composers. Over the last 28 years Trimurthy day has become a platform to encourage local professional talent in Carnatic music.

For Shyama Shastry segment, Sri. Prasanna Venkatesh gave a scintillating vocal concert accompanied by Radhika Mani on Violin and Kumar Kanthan on Mrudangam. K. S. Mani thrilled the audience with a Violin concert in Tyagarja segment supported by his wife Radhika Mani also on violin and Naveen Basavanahalli on Mrudangam. The final vocal concert for the day was the Muthuswami Deekshithar segment performed by Sumati Sarangapani accompanied by Radhika Devarajan on Violin and Dhamodaran Srinivasan on Mrudangam. For all the three concerts the auditorium was packed with some standing.

Designated MCs Usha Kidambi, Divya Swamy, Sapna Madiraju, and Bala Yalamanchi in each segment maintained the audience attention, stayed on schedule and encouraged all the participants. Chairman of HTCS Sri Yugandharao Vallabhaneni with his wife Satyavati, HTCS Cultural chair Smt. Janani Krishna, past TFAS Presidents Bhavaraju Murty and Chalikonda Ramakrishna and Girija Kolluri praised and honored concert artists on the stage with plaques and gifts. All students were given a unique Trimurthy day pin with the three great composers embossed on the pin.

Front desk registration and donation collections, web forms, IT Publicity, decorations, participant rewards, certificates, etc. were very well handled by TFAS team Suresh Makam, Sudhakar Uppala, Jayanarayana Kureti, Vasant Naidu, and Bindu Madiraju with many other volunteers. Over 600 people enjoyed delicious lunch with fantastic food arrangements lead by Arundhati Allathoor and Raji Vanguri representing HTCS with help from other volunteers. Sri Niranjan of HTCS patiently operated the sound system for the all day program.

Our special thanks to all the volunteers who helped make this event a grand success! Our thanks to all the parents who prepared food and to all the generous donors for supporting the program! Please visit our website www.tfasnj.org for photos from this day. We look forward to more participation for many more years to come. Participants! We are proud of you. Congratulations!! ****

### Trimurthy Day Accounts – Suresh Makam

| | |
|---|---|
| **Donations:** | |
| Registration online | $685.00 |
| Google checkout fee | (27.00) |
| Donations at event | 1,175.00 |
| Total | 1,833.00 |
| **Expenses:** | |
| Medals (Joe Romer Trophy Shop) | 730.00 |
| Supplies | 195.18 |
| Total | 925.18 |
| Net income | 907.82 |
| HTCS | 453.91 |
| TFAS | **$453.91** |

### Election Committee Report

The election committee received 19 applications for 9 trustee positions. Two of them were disqualified and 17 nominees were eligible for the trustee positions. The nominees after several days of deliberations, agreed to shortlist to 9 nominees thus avoiding general body elections. The election committee, TFAS advisory committee and TFAS current executive committee are greatly indebted to the nominees who withdrew to facilitate election of the trustees for 2012-2014 without going through general body elections. The nominees who withdrew are encouraged to help TFAS executive committee as more volunteers are needed for successful running of TFAS activities.

The second phase of TFAS Trustee election was completed on February 19, 2012. The trustees elected the office-bearers for 2012-2014. The new executive committee took charge at the Ugadi Function on April 7, 2012.

| Trustee-Elect | Position |
|---|---|
| Manju Bhargava | President |
| N. Manohar Rao | Vice-President |
| Srinivasarao Gandi | Secretary |
| Suresh Makam | Treasurer |
| Bindu Madiraju | Cultural Events |
| Vasant Naidu Tanna | Membership |
| Satya Nemana | IT Services |
| Ramesh Chandra | Community Services |
| Kanaka Tatikola | Youth Services |

# ANAND & RAO TEAM

**Ready to serve your real estate needs !!!**

## Middlesex, Mercer, Somerset, Burlington, Monmouth & Ocean Counties

***NEW CONSTRUCTION!! SINGLE FAMILY HOMES FROM MID 300'S!!***

***ALSO 55+ NEW TOWN HOMES FROM HIGH 200'S***

**Selling:** **Call us for free market analysis of your home and our listing incentive!!! Take advantage of the spring home selling market and We'll get your Home SOLD!!!** ***FOR TOP DOLLAR $***

**Buying:** **We will do everything in our power to find you your dream home. If you want to sell your existing home and buy another home, we will guide you all the way. We are Top Rental Agents as well.**

Govind Anand
**Nacharaju "Rao"**
**Sales Associates**
**ERA Properties Unlimited**
301 North Harrison Street, Suite 31
Princeton, NJ 08540
Tel # 609-921-2200 (Off)
609-915-9441 (Direct George)
govindanand@hotmail.com
732-208-4389 (Direct Rao)
raobombay@gmail.com




## *Don't Delay Call Govind or Rao Today*

*" Our goal is to establish life long relationship with clients and their families"*

**EXPERIENCE, KNOWLEDGE & RESULTS OF 30 YEARS**
100'S OF HOMES LISTED AND SOLD IN MIDDLESEX, MERCER, SOMERSET, MONMOUTH, OCEAN & BURLINGTON COUNTIES

## మెఱపులు : మరొక రామాయణము

- **వేమూరి వేంకట రామనాథం**

"రామాయణము" అన్నది కల్పవృక్షము వంటిది, అన్న ఊహకు ఇటీవలి అత్యుత్తమ ప్రతిపాదన శ్రీవిశ్వనాథ సత్యనారాయణ వ్రాసిన రామాయణ గ్రంధానికి పావిత్ర్యం చేకూర్చే శీర్షికలోనే ఇమిడియుంది. ఈ కథ ఎందఱు వ్రాసినా తిరిగి వ్రాయవలెనన్న మనోరధం ఉబుకుతూనే ఉంటుంది. క్షమించండి, నా ఇటీవలి "రామాయణ స్మృతులు" ఒక తక్షణ తార్కాణం. కొన్ని విధములైన క్రొత్త దనం రేకెత్తించినా, దాని మూల కధ శ్రీ రామునిదే గదా.

అలాంటి సారస్వత ప్రయత్నమే శ్రీఅయినాపురపు వేంకటసూర్యరామారావు వ్రాసిన "శ్రీమత్కందరామాయణము" ఈ యిటీవలి ప్రచురణ (2011) యొక్క రచనా సమయం నాలుగు దశాబ్దాలకు వెనుక. అది అలా పడియున్న కాగితాల బొత్తిగా చూచి, నేనాయన కుమారుడు శ్రీ శ్రీనివాస్ తో అన్నాను, "చక్కని గ్రంధం, అచ్చు వేయించండి" యని. వెంటనే ఆయన పూనుకుని, తన సోదరుల సమ – ఉత్సాహంతో ఈ కావ్యం ముద్రింప జేశారు.

ఇది 883 కంద పద్యముల గని. కందపద్య సర్వస్వంగా కొన్ని పద్య గ్రంధాలను కూర్చియున్న నాకీ రచన హృదయరంజకంగా ఉంది. దాని ప్రకటనకు నానోటిమాట బలం చేకుర్చాను. ఈ కావ్యంలో భౌతికంగా నాకు గల దగ్గరతనం మిది. ఆంతరంగికంగా ఆ కధావస్తువుతో గల నా ఆత్మీయతను పురస్కరించుకుని యీ సూక్ష్మవ్యాసం వ్రాస్తున్నాను.

ఒక తొలిమాట. ఈ కావ్యంలోని కధ మనకు అనాదిగా తెలిసిన కధకు సమానాంతరంగా నడుస్తుంది – చిలవలు కలవలు కల్పించబడకుండా. "శ్రీ రాముని కధ వ్రాయగ నారాటము సాహసంబు" తనను "పురికొల్పిన"వని యీ కావ్యకర్త తొలిలోనే వక్కాణిస్తాడు – "ధారాళపు కవిత, భక్తి" దరిలేక పోయినా, అని తన భయం సూచిస్తూ. ఇవి ఎంత పుష్కలంగా ఉన్నాయో ఈ కావ్యం చదివిన వారికి గోచరించక మానదు. కవితకు వన్నెగూర్చే గూఢార్ధగుణంగల ఒక పద్యంతో ఈసమీక్ష ప్రారంభిస్తాను. "భాసురహృదయాబ్జంబుల, నాశించి భ్రమించి తేటివగు శ్రీరామా" యన్న పంక్తులు చూడండి. "భ్రమించి"యన్న పదప్రయోగం గమనిచండి (పుట.158). అందులో తేనెటిగకు హృద్యమైన తేనె ఆఅబ్జంలో ఉన్నదో లేదో ఎవరికెరుక, కాని ఉన్న దన్న తలంపుతో –"భ్రమించి" – తేటియైన శ్రీరాముని తలచుకొంటాడు కవి. కొంచం లోతుగా ఆలోచిస్తే, ఇక్కడ మనం గమనించ వలసినది తేనె కోసం పర్వి వ్రాలిన తేటిని కాదు, దానికా భ్రమకొల్పిన హృదయమును. ఈ "భ్రమించి" యన్న పదం క్రమంగా "గమనించి"గా మాఱవలెనన్న పవిత్ర అభిలాష ఈ మాటల పొందులో ఇమిడియుంది.

మరొక గూఢార్ధసంయుతమైన శబ్దసంచయం గమనిచండి: "అప్పురి వైశ్యశిఖామణులెప్పుడు నిజధర్మమార్గ నిరతులు, నియతిం దప్పరు." ఆ పురములో (అయోధ్యలో) ఉన్న వర్తకులు కేవలం డబ్బు వెనుకవేసుకొనే దురాశకు లోనుకాకుండా, తమ కులధర్మం సవ్యంగా పాటించే సన్మార్గులు, గడి తప్పరు – డబ్బుకోసం – అని వ్రాశారు. కాలక్రమేణ వ్యాపారస్తులలో పొంగుతున్న వాంఛాశబలత్వాన్ని, నీచత్వాన్ని మనసులో ఉంచుకొని యీ మాటలు అల్లినట్లు ఉంది. చాలా తేలిక మాటలతో కూర్చిన యీ కావ్యంలో ఎన్నో చోట్ల చక్కని అలంకారాలు కనుల గట్టుతాయి. పేరు సూచించినట్లే యివి తెలిపే పలుకులతో కులుకు పులకింప జేస్తాయి. కొన్ని ఉదాహరణలు ఇస్తాను.

రాముడు లేని అయోధ్య "తారాపతి లేని రాత్రి" తో పోల్చబడుతుంది. (పుట 39, పద్యం 35)

అడవిలో నడుస్తున్న సీతను "రూపురేఖలను రతి" గా ఎంచి, "వడగాలి విసరవాడిన కడు లేతా తీవె వోలె కన్పడు" చున్నదని కారడవులలోని "చెంచు గరితలు" భావిస్తారు. (పుట 44, పద్యం 5) సీతను గూర్చి చుప్పనాతి (శూర్పణఖ)

రావణునకు తెలుపుతూ, ఆమె "కనులెన్నగ కలువలో కాముని ముల్కులో యనగ నొప్పు" అంటుంది. (పుట 49, పద్యం 21)

సీత ముందు తన ఐశ్వర్యం ప్రశంసించుకుంటూ రావణుడు అంటాడు, "ఏ రాత్రి నైన నమవస నారాజ్యమునందు లేదు నమ్ము జనకసుతా" (పుట 81, పద్యం 55). అతిశయోక్తి కెంత చక్కని ఉదాహరణము! వాని స్వయం ప్రశంసాధోరణిలో వార్నిధులు "లంకకు పెట్టనికోటలు" (పుట 82, పద్యం 57). అని గర్విస్తూ, "ఇంకెటు నీ భర్త వచ్చు" నిచ్చోటుకు, అంటాడు. కోతులు కలిసి ఒక వంతెన కట్టగలరని తాను ఊహించలేక పోయినాడు. మేఘునాధుడు హనుమంతుడనే కోటి "కింత" భయమెందుకని రావణునితో చెప్పుతూ, "హరి జూచిన హర్యక్షము వెరగందిన రీతి మీదు వెత గన్పట్టకే" (పుట 105, పద్యం 175) అంటాడు.

ఇలా సందర్భానుసారంగా, చిన్నచిన్న మాటలలో ఎన్నో ఉపమాది అలంకారాలు ఈ కావ్యంలో ఉన్నాయి. సందర్భ – ఉచితమైన భావం పాఠకునికి సులభంగా గ్రాహ్యం అవుతుంది, యీ ఆనుకుల్యం మూలంగా.

మరొక్క చక్కని భావకళిక ఉదాహరిస్తాను, ఈ వ్యాసభాగం పూర్తిచేసేముందు. రావణుడు సీతతో తన ప్రేమను వర్ణిస్తూ అంటాడు "వలరాయని చేరికచు/క్కలరాయడు కూడ వేడిగాయ దొడంగెన్" (పుట 80, పద్యం 46). కామతాపంతో తగులబడుతున్న రావణుడు సీతాదేవితో అనే మాటలలో ఇవి కొన్ని. రావణుని విరహవేదనను తానే ఎరింగించే పలుకుల తీరు గమనింపదగినది: కామబాధలో తగులబడుతున్నవానికి చల్లని చందమామ కూడ నిప్పులొలుకుతున్నట్లు భాద కలిగిస్తుంది కదా!

అలంకార శోభితములైన వాక్యాలను గమనించాము. ఇపుడు కొన్ని అతి స్పష్టములైన నీతివాక్యాలను పరికించుదాం. (నిజానికి రామాయణమే – మహాభారతము వలె నీతి బోధనలకు పెట్టని కోట వంటిది.) అది సమాయా నుకూలంగా తగు పలుకులలో ఛందో బద్ధంగా అమర్చటం లో కవి యొక్క ప్రజ్ఞ వ్యక్త మవుతూ ఉంటుంది. సీత కనబడనప్పు డు "ఖిన్నుడై చింత సేసిన" శ్రీరాముని జూచి తమ్ముడు లక్ష్మణుడు అంటాడు, "మానవయత్నము చేయక కానగునే దైవ బలము కలిగిన యంతన్" (పుట 56, పద్యం 63).

హనుమంతుడు రావణుని వనంలో బందీగానున్న సీతను జూచినప్పుడు ఆమె అంటుంది: "మరదినా లక్ష్మణునే అనరాని మాటలనినే ననుభవమందితి ఫలము" (పుట 95, పద్యం 124).

హనుమంతుని భీభత్సంతో వొడియగుచున్నతన సేవకశ్రేణిని చుస్తూ రావణుడు శంకిస్తాడు, "కుయ్యో మొఱ్ఱో యంచును కుయ్యిడు నా వొగులు వారి గోడును విని, హా! ఇయ్యెడ దాపురమైనా డియ్యసురల పాలి జముడు" అని. ఎంత మన సహజఘోషలకు సమానాంతరంగా ఉన్నది, యీ కందపద్యం! "(పుట 98, పద్యం 138).

విభీషణుడు అన్న రావణునితో అంటాడు "చేతులు గాలిన పెన్కను ఆతురతన్ ఆకులందనగునే ఫలమున్" (పుట 123, పద్యం 19). "సమయము మించకుండా, ఇపుడే సన్మార్గం అనుసరించుము అన్నయ్యా" అని వాని సందేశం.

సత్ – సందేశం రావణునికి గిట్టదన్న విషయం సూచిస్తూ, కవి వ్రాస్తాడు: "రోగికి పథ్యాహారము/ భోగికి వేదాంత చర్చ పొసగని యట్లున్" అని వాని వ్యతిరేకస్థితిని సూచిస్తాడు.

నాభీస్థలాన ఉన్న అమృతాన్ని శ్రీరాముడు వెడలగొట్టిన క్షణంలో రావణుడు విలపిస్తాడు. "నాయనుజుడే మర్మమెరుగ జెప్పెను, పామును పెంచితిని కాటు పడకుండునొకో" అని. (పుట 175, పద్యం 88).

అంత పెద్ద రామాయణాన్ని ఇంత చిన్న పరిమాణంలో కుదించి వ్రాసిన యీ కవి కొలది సన్నివేశాలలో భావం విస్తృతం చేస్తూ "కొన్ని కొన్ని" పద్యాలు వ్రాశారు. సీత కొఱకు లంకను చేరిన హనుమంతుడు రావణుని సిబ్బందిని పలువిధములైన ఘాతుర్ చర్యలతో పరిమార్చిన ఘట్టంలో చాల పద్యాలు వ్రాశారు. "ఆంజనేయుడుగ్రుండగుచున్ కార్చిచ్చు వోలికను హతమార్చెను రిపుకాననంబు మహితబలుండై" (పుట 102, పద్యం 157). అన్న పద్యం నుండి కొన్ని పద్యాలు ప్రధానంగా

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**<u>Office Hours:</u>**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

ఆయన ధీరచేష్టలను గూర్చి ఉన్నాయి. (పుట 102-103, పద్యాలు 158-163) హనుమంతునికి రావణుడు కల్పించిన బాధా క్రమం, అది తాను తప్పించు కొన్న వివేకప్రవర్తన గుఱించిన పద్యాలెన్నో ఉన్నాయి. సీతకు తన నిజస్వరూపం చూపినప్పటి పద్యాలు (పుటలు 114-115, 218-225, 227) తరువాత "సంతసమున బొంగి ఎగురు చెంగున నురుకున్ గెంతును లంఘించును " అని అతని చేష్టలను వర్ణించే పద్యాలు (సుందరకాండములోనివి) కొంత విస్తృతంగా ఉన్నాయి. లంకలో హనుమంతునికి చెందిన పద్యాల బాహుళ్యం – ఈ గ్రంధం పొదుపును గమనిస్తూ – ప్రత్యేకంగా పేర్కొనవలసియుంది, అనుకుంటాను. నిజానికి, ఈ కావ్యంలోని వివిధ కాండములలో సుందరాకాండమే అతి దీర్ఘమైనది ; సుమారు 244 పద్యాలు ఉన్నాయి, గ్రంధం మొత్తం మీద ఉన్న 883 పద్యాలలో. ఈ భౌతిక అంశంతో కూడ ఈ కావ్యంలో హనుమంతుని పాత్రకు, వాని ఆధ్వర్యంలో నిర్వహించ బడిన సమస్త రావణ –అంతక చర్యలకు ఎంతటి ప్రాధాన్యం ఈయబడిందో విదితమవుతుంది.

ఇక వర్ణన వివరాలకు, అవి రూపొందించిన పద్యసంఖ్యకు, యుద్ధకాండములు మూడింటిని ప్రత్యేకంగా గమనించాలి. ఇటనొక విచిత్ర అంశం గమనిచదగినదుంది. ఉదయం అగుచున్నది, ఇక లక్ష్మణుడు మృతి నందునని భయపడ్డ శ్రీరామునికి జాంబవంతుడు అనునయపూర్వకంగా ఇది "ఇనుడుదయం బగుట కాదు, ఈ కాంతి గనన్ హనుమంతుడు తెచ్చెడునా పెనుమందులకొండ" యని శ్రీరాముని కోదార్పు కూర్చటం, మన మెరిగిన ప్రాతకథలో వలె లక్ష్మణుడు "మనుగడ" గనటం, మొదలయిన వివరాల కూర్పుతో ఈ కథ – యుద్ధసందర్భంలో- సాగుతుంది. యుద్ధం ముగిసింది, యీ కావ్యం కూడ ముగిసింది: ఒక తుది పద్యం యిది: శ్రీరాముని కథ విన్నను, వారది చదివినను నైన వ్రాసిననైనన్ శ్రీరాముని దయచేతను, కారాకులు పోలె డుల్లు కర్మచయంబున్." (పుట 183, పద్యం 127)

తుది అంశం ఈ కావ్యంలోని భాషను గూర్చి. మొత్తం మీదచక్కని తేలిక తెలుగు మాటల బాహుళ్యంతో నిండియున్నదీ రచన. వెదుకగా ఏ రెండు పద్యాలో కొంత సంస్కృత పద బాహుళ్యంతో కనపడుతాయి.

ఉ|| నింగిని తాకు తరంగో
త్తుంగ తరంగ ఘన ఘుర్ష తోషిత శృంగన్
రంగత్తుంగగభీరతు
రంగ పద మృదంగ ఘోష రాజిలు జలధిన్. (పుట73,పద్యం 11)

మఱొకటి:

స్తవ్యుండై, చతురంగ సు
సేవ్యుండై వీరభద్రు తేజ మెలర్పం
గా వ్యాఘ్ర శౌర్యధీయుతి
హవ్యవహుని యట్లు భీకరాకారుండై (పుట 106, పద్యం179)

ఈ అంశం కేవలం నేనీ గ్రంధం ఎంతో జాగ్రత్తగా అన్నికోణాలనుండి గమనించానని నివేదించటానికి మాత్రమే.


**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a ***FREE*** Market Analysis....just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

***Meet Rajagopal Kanukollu.........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life... TO LAST A LIFETIME***

# పోతన భాగవతం - భక్తిభావ ప్రపూరితం

**డా. అపర్ణ యేలురిపాటి , బ్రిడ్జి వాటర్, న్యూజెర్సీ**

తెలుగుసాహిత్యంలో పోతనభాగవతానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. భాగవతంలోని ప్రతిపద్యం, ప్రతి ఇతివృత్తం, ప్రతి ఘట్టం భక్తిభావంతో నిండి పాఠకులకి, శ్రోతలకీ వీనులవిందు చేస్తాయి. మనస్సుకు హాయినీ, ఆనందాన్నీ కలిగిస్తాయి. దీనికి కారణం పోతన మహాభక్తుడు కావటమే. అందువల్లనే ఆయన్ని 'భక్తకవి' అన్నారు. రాజులను సేవించి, వారిచ్చిన ధనానికి ఆశపడడం అంటే సరస్వతిని అమ్ముకోవటమే అని పోతన విశ్వాసం. అందువల్లనే, "సత్కవుల్ హాలికులైననేమి" అని సగర్వంగా చాటిచెప్పాడు పోతన.

తాను భాగవతాన్ని తెనిగించటం కూడా తన గొప్పతనం ఏమీ కాదనీ, "పలికించెడి వాడు రామభద్రుడే"ననీ చెప్పుకొన్న నిగర్వి పోతన. "భాగవతాన్ని తెలిసి పలకటం బ్రహ్మరుద్రాదులకే సాధ్యం కానిదనీ, పెద్దల వల్ల తాను విన్నదాన్నీ, తాను నేర్చినదాన్నీ తనకు వీలయినంత తాను చెపుతాన"నీ సవినయంగా మనవి చేసుకున్నాడు.

పోతనకు శ్రీమన్నారాయణుణ్ణి వర్ణించటమంటే ఎక్కడలేని సంతోషం. సందర్భం వచ్చిందంటే చాలు మహా తన్మయత్వంతో నోరారా 'హరి కీర్తి'ని నుడవటమే ఆయన అలవాటు. అవసరం అయితే సందర్భాన్ని సమకూర్చుకుని మరీ ఆ శ్రీ హరి మహిమలను గానం చెయ్యటమే ఆయన దినచర్య. ఈ విషయం భాగవతంలోని ఎన్నో పద్యాల్లో ఋజువు చేసుకున్నాడు. 'గజేంద్రమోక్షం, ప్రహ్లాదచరిత్ర, రుక్మిణీకల్యాణం' వంటి ఘట్టాలు చదువు రాని సామాన్య ప్రజలు కూడా కంఠస్థం చేసి పాడేవారంటే కారణం వాటిల్లోని భక్త్యావేశమే. పోతనకు 'సహజపాండిత్యుడు' అనే బిరుదు రావటానికి కూడా వివిధఘట్టాల్లో అలవోకగా ఆయన లిఖించిన ఆయా భక్తిప్రపూరిత పద్యాలే కారణం..


ఒక్కమాటలో కృష్ణుడనో, రాముడనో, నరసింహుడనో అంటే ఆయనకు తృప్తి కలగదు. అలా ఒక్కమాటతో వదిలేస్తే ఏదో లోటు కలిగినట్టు, అపరాధం జరిగినట్టు ఆయన బాధ పడిపోతాడు కూడా. అందుకే ఒక పేరుకి పది పేర్లు, ఒక మాటకి పది విశేషణాలు వేసి ఆనందపడి, తాను పరవశించి, మనల్ని తరింపచేస్తాడు పోతన. దీనికి దృష్టాంతం – భాగవతంలోని ప్రథమస్కంధంలో కుంతీదేవి కృష్ణుణ్ణి ప్రశంసిస్తూ, "శ్రీకృష్ణా! యదుభూషణా! నరసఖా! శృంగార రత్నాకరా! లోకద్రోహి నరేంద్ర వంశదహనా! లోకేశ్వరా! దేవతానీక బ్రాహ్మణ గోగణార్తిహరణా! నిర్వాణసంధాయకా! నీకున్ మ్రొక్కెద ద్రుంపవే భవలతల్ నిత్యానుకంపానిధీ!" (భాగ. 1-200) అని రకరకాలుగా సంబోధిస్తూ పొగుడుతుంది. ఇక్కడ 'ఓ కృష్ణా!' అన్నా చాలు. కాని, అది చాలదు కదా పోతనకు.

అలాగే ఏదైనా సంఘటనను కళ్ళకు కట్టినట్టు వర్ణించాలంటే పోతన తరవాతే ఎవరైనా. దీనికి ఉదాహరణ వామనచరిత్రలో మరుగుజ్జురూపంలో ఉన్న వామనుడు కొంచెం కొంచెం పెరుగుతూ త్రివిక్రముడైన ఘట్టం.

"ఇంతింతై! వటుడింతయై మఱియు దానింతై! నభోవీథిపై
నంతై! తోయదమండలాగ్రమున కల్లంతై! ప్రభారాశిపై
నంతై! చంద్రుని కంతయై ధ్రువునిపై నంతై! మహర్వాటిపై నంతై
సత్యపదోన్నతుండగుచు బ్రహ్మాండాంత సంవర్ధియై!!
(భాగ. 8-622)

ఇక్కడ 'ఇంతై , అంతై' అనే పదాలతో ఆయన ఎంతెంత ఎత్తు పెరిగాడో, ఎన్ని ప్రదేశాలను దాటుకుంటూ ఎదిగాడో వర్ణిస్తూ, మనందరిచేతా భగవద్దర్శనం చేయిస్తాడు. కృష్ణుడు ధృతరాష్ట్రునికీ, అర్జునునికీ చూపిన విశ్వరూపం భగవంతుడు భక్తునిపై చూపిన అనుగ్రహం అయితే బాలవటువు బ్రహ్మాండాన్ని ఆక్రమించి చూపిన విశ్వరూపం పోతనాచార్యుడు ప్రతి భక్తునికీ సాక్షాత్కరింప చేసిన అపురూపదృశ్యం.

పోతన 'భక్తి కవితా సువర్ణానికి' అబ్బిన తావి తెలుగు నుడికారం. అచ్చతెలుగులో చక్కనివర్ణనలు చెయ్యటం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. రామావతారఘట్టంలో సీతాదేవిని వర్ణనలో - "సిగ్గు పడుట గల్గి, సింగారమును గల్గి, భక్తి గల్గి, చాల భయము గల్గి, నయము ప్రియము గల్గి, నరనాథుచిత్తంబు సీత తనకు


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

వశము చేసికొనియె." (భాగ.9-337) ఇక్కడ కొత్తపెళ్ళికూతురుగా వచ్చిన సీత మనసులో కలిగిన రకరకాల భావనలు, వాటిని ఆవిడ ఎలా వ్యక్తపరిచిందో అనే వాటితో పాటు, అవి ఎంతగా రాముని మనసును చూరగొన్నాయో కూడా కళ్ళకు కట్టించాడు.

భాగవతంలోని ప్రతి పద్యమూ ఆణిముత్యమే. పోతన చిన్న చిన్న మాటల్లో భక్తి పారవశ్యాన్ని ఎంత సులువుగా చూపగలడో, భక్త్యవేశాన్ని సుదీర్ఘసమాసాల్లో అంత సునాయాసంగా నిక్షిప్తం చేస్తాడు. "అల వైకుంఠపురంబులో నగరిలో ఆమూల సౌధంబు దాపల" అని మొదలు పెట్టి, "మందార వనాంతరామృత సరః ప్రాంతేందు కాంతోపలోత్పల పర్యంక రమా వినోది" అంటూ సంస్కృత సమాసాలతో పద్యాన్ని నడపగలడు.

ఒకసారి "కలడు కలండనెడువాడు కలడో లేడో" అనే సందేహాన్నీ పుట్టించగలడు. ఇంకోసారి "ఇందు గలడందు లేడని సందేహము వలద"ని నమ్మకంగానూ చెప్పగలడు. ఒక్కోసారి "నీవే తప్ప నితః పరం బెరుగ" అని శరణాగతిని పొందుతాడు. మరోసారి "కలయో వైష్ణవమాయయో" అని ఆశ్చర్యపడి పోతూంటాడు.

మొత్తమ్మీద తాను భాగవతుణ్ణనీ, తన గ్రంథం మోక్షసాధకమనీ నమ్మాడు కనుకనే, "శ్రీ కైవల్యపదంబు చేరుటకునై ..." అని మొదలుపెట్టి, "దీనిం (భాగవతాన్ని) తెనిఁగించి నా జననంబున్ సఫలంబు జేసెద బునర్జన్మంబు లేకుండగన్" అని నిస్సంకోచంగా చెప్పుకొన్నాడు.

---

## పూవులతోట

**కామేశ్వరి భమిడిపాటి**

తోట, తోట పూవుల తోట
పలువన్నెల - మేలు జాతుల
విరులతో మురియు తోట పూదోట
ప్రకృతిలోని పలు పలు భావాలు
వేన వేల అందాలు పొదువుకొని
సదా సుగంధముల వెదజల్లు పూదోట
వివిధ జీవిత దశల
తలపించు విరివనం ||తోట,తోట||
పలవ పలవకు పచ్చని ఆకులు, కొమ్మలు
కొమ్మ కొమ్మకు లేలేత ఎర్రని చివురులు
చివురు చివురున చిన్నారి మొగ్గలు
అభము శుభము యెరుగని
అందాల పసి వయసును
స్ఫురింపజేయు ||తోట,తోట||
అరవిరిసిన విరిసీ విరియని పూలు
వింత వింత సొగసుల వివిధ వర్ణముల
వగలు పోవు పూబాలలు బాల్యావస్థను,
విరిసి విచ్చుకొని సోయగముల చిందించు
విరి కన్నెల, సుగంధ పరిమళముల
పెనవేసుకొని విహరించు మలయ
మారుతము
మాటలకందని మనోల్లాసముల తేలించి
మధుర స్వర దునుల యవ్వన దశను
స్ఫురింపజేసి మైమరపించు ||తోట,తోట||
ముడుచుకొని వాడిన నలిగినపూలు
వడలిన పూవులు వయసు మీరి
కదలలేని మెదల లేని వృద్ధాప్య దశను
తోపించు
మందార, మంకెన పొగడ పున్నాగ,
చెంగలువ నూరు వరహాలు శంఖు
చేమంతి, బంతి, కలువ, దేవకాంచన
దేవతార్చనా భావాన మది భక్తిని నింపు
మల్లె, జాజి విరజాజి మరువము, సంపెంగ
మొగిలి, లిల్లి, గులాబి వివిధ విరుల
సువాసన వెదజల్లి మరులు కురిపించి
మత్తులు నింపి మధురోహల తేలించు
||తోట,తోట||
పూవు, పూవున వాలి పూదేనియ గ్రోలి
మరలిపోవు భ్రమర ఝుంకారము లొక
సంగీత ఝరిగా సుమ వనమున
వీనుల విందు సేయు మృదు మధురముగా
విరికన్నెల సోకి విలాసముగ పులకిన్చివి
హరించు
మలయ మారుతముల పరిమళములు
వసంతకాల ఉషోదయ ప్రశాంత ప్రఫుల్ల
ప్రక్రుతి శోభల పులకించి పాడు కుహు,
కుహు
కోయిల గానాలె మధుర సంగీత మై పూదోట
కొక
అరుదైన వరమై ప్రభ విల్లు
రాలిన ఆకులు రాలే పూవులు,
విరిగిన కొమ్మలు ముగిసిన జీవిత దశను
తోపించి
వైరాగ్య భావముల తల పోయించు తోట
పూవుల తోట.

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

## దేశములో అందరికీ అక్షరాస్యత

- డాక్టరు గవరసాన సత్యనారాయణ

ఇది యదార్థము!

కేరళ రాష్ట్రములోని ఎర్నాకులం జిల్లా భారతదేశములో మొట్టమొదటిసారిగా నూటికి నూరు పాళ్ళూ అక్షరాస్యతను 1990 సంవత్సరములో సాధించింది.

ఇది కూడా యదార్థమే!!

భారతదేశములో అందరికి చదవటం, రాయటం రాదు.

సెన్సెస్ ఆఫ్ ఇండియా 2011 వారి లెక్కల ప్రకారము నూటికి 74.04 మంది చదువుకున్నవారు (స్త్రీలు పురుషులు కలపి) భారతదేశములో ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే గత పది ఏళ్లలో స్త్రీలు ఎక్కువ మంది చదువుకున్నారు. స్త్రీలలో 65.46 శాతానికి అక్షరాస్యత పెరిగింది. మగవారి అక్షరాస్యత 82.14 శాతానికి చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ లో మగవారిలో నూటికి 75.6 మందికి, స్త్రీలలో నూటికి 59.7 మందికి అక్షరాలు చదవటం రాయటం వచ్చు. ఎక్కువ మంది చదుకున్నవారు, అంటే నూటికి రమారమి 94 మంది, కేరళ రాష్ట్రములో ఉన్నారు. చదువుకున్నవారు అతితక్కువగా, అంటే 64 శాతము, బీహార్ రాష్ట్రములో ఉన్నారు. ఎప్పటికైనా అందరికీ చదువు వస్తుందా?

**"సర్వ శిక్ష అభియాన్"**

సకాలములో "అందరికి చదువు రావాలి" అని భారత ప్రభుత్వము "సర్వ శిక్ష అభియాన్" అన్న పధకాన్ని 2000 - 2001 సంవత్సరములో ప్రవేశ పెట్టింది. భారత రాజ్యాంగాన్ని సవరించి (86 సవరణ) "చదువు"ను ప్రాధమిక హక్కుగా రూపొందించారు. ఆరు సంవత్సరాలనుండి 14 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు తప్పని సరిగా బడికి పోవాలి. వారికి ఉచితముగా విద్యను నేర్పుతారు. ఈ పధకము ప్రకారము పదకొండు లక్షల ఊళ్ళల్లో ఒక కోటి 92 లక్షల మంది పిల్లలు బడికి వెళ్ళవలసి ఉంటుంది. బడులు లేని చోట్ల కొత్త బడులు పెట్టాలి. ఏ బడులలో తగినన్ని క్లాసుగదులు లేవో, మరుగుదొడ్లు లేవో, తాగటానికి మంచి నీటి సదుపాయము లేదో, ఆ బడులలో వాటిని సమకూర్చాలి. తగినంతమంది అధ్యాపకులు లేని బడులలో నూతన అధ్యాపకులను వేయాలి. వారికి అవసరమైన పుస్తకాలను, చదువు చెప్పుటకు అవసరమైన వస్తువులను ఇవ్వాలి. దండిగా నిధులు ఎక్కడ ఉంటాయో అక్కడ అవినీతి పాలన చేస్తుంది అన్న విషయము మనకు తెలుసు. అదే "సర్వ శిక్ష అభియాన్" పధకములో జరిగింది. "సర్వ శిక్ష అభియాన్" పధకానికి నిధులు ఇచ్చిన బ్రిటిష్ ప్రభుత్వము నిధులు దుర్వినియోగము అయ్యాయని పేర్కొంది. గత సంవత్సరం 2011 ఏప్రిల్ నెలలో మెదక్ ఏం.యల్.ఏ. గారు ఇచ్చిన కంప్లైంట్ ఆధారముగా "మరుగు దొడ్లు కట్టకుండా, కట్టినట్లు దొంగలెక్కలు చూపి, రెండున్నర లక్షల రూపాయలు అధికార్లు తిన్నట్లు రుజువు అయ్యింది" కాబట్టి జిల్లా కలెక్టర్ గారు ఆయా అధికార్లపై చర్య తీసుకున్నారు.

2011 సంవత్సరము గణాంకాల ప్రకారము బాలికల చదువు గణనీయముగా లేదని, బాలికలు మగపిల్లలతో సమానముగా ఉండాలి అంటే బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిసింది. అందుకు అనుగుణముగా ఆడపిల్లల చదువుపై, వికలాంగులైన పిల్లల చదువు గురించి, సర్వ శిక్ష అభియాన్ పధకమును మార్చుకుంది. కంప్యూటరును ఉపయోగించి చెప్పే చదువును కూడా సర్వ శిక్ష అభియాన్ పధకములో ప్రవేశ పెట్టింది. ఆడపిల్లలు చదువులో ముందు ఉండాలంటే ఏమి చేయాలి అన్నది మనం అందరం ఆలోచించాలి.

**ఆడపిల్లల చదువు**

ఆడపిల్లల చదువు మగపిల్లల చదువుతో సమానముగా లేక పోవటానికి కారణాలు చాల ఉన్నాయి. తరతరాలుగా వస్తున్న ఆచారాలను ఆలోచన లేకుండా పాటించి, తల్లితండ్రులు వారి ఆడపిల్లలను బడికి పంపుట లేదు. "అబ్బాయిలే కావాలి" అనే సంఘములో ఉంటున్నాము. అటువంటి సంఘములో ఉంటున్న పెద్దలు, అమ్మాయిల చదువుపై శ్రద్ధ పెట్టరు. ఈ రోజుల్లో కూడా అబ్బాయిలకు కడుపు నిండా భోజనము పెట్టి, అమ్మాయిల కడపును కాల్చే తల్లులు, కుటుంబాలు ఉన్నాయి. మగవారు తినగా ఏమైనా మిగిలితే ఇంటిలో ఉన్న ఆడవారు తింటారు.




# Would you like to straighten your smile?

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

- ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
  We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.
- ***The Atmosphere is one that your child likes and you like.***
  Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)
- ***The Doctor always communicates with the patient and parent.***
  You always receive clear, consistent and understandable communication ... Every Visit!
- ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
  We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.
- ***You receive assistance with insurance and payment plans.***
  We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN UNITED CONCORDIA Horizon MetLife Aetna CIGNA and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY
Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు, వ్యవసాయ కుటుంబాలు ఉన్న రోజుల్లో, ముసలి తల్లిదండ్రుల పోషణ అబ్బాయిలపై పడేది. అమ్మాయిలకు పెళ్లి చేసి అత్తవారి ఇంటికి పంపిన తల్లిదండ్రులు, కొడుకుల పైనే ఆధార పడవలసి వచ్చేది. అటువంటప్పుడు ఆడపిల్లలకు చదువు చెప్పిస్తే తల్లిదండ్రులకు ఏమి లాభం? మనదేశములో "అందరికి చదువు రావాలి" అని కోరుకుంటే "సర్వ శిక్ష అభియాన్" వంటి పథకాలతో పాటు తల్లిదండ్రుల మనసులలో మార్పు వచ్చినప్పుడే అందరికి చదువు వస్తుంది.

**బీదరికము**

తగినంత ఆదాయములేని కుటుంబాలు "బడికి మగపిల్లలను పంపాలా లేక ఆడపిల్లలను పంపాలా?" అని ఆలోచించి నపుడు మగపిల్లలనే బడికి పంపిస్తున్నారు. తల్లి పనికి పోతే, బడికిపోయే వయస్సులో ఉన్న ఆడపిల్లలు ఇంటిలో ఉండి, చిన్నపిల్లలను సాకటమో లేక ఇంటి పనులలో నిమగ్నమై ఉండటమో జరుగుతోంది. "ఉచితముగా నిర్బంధ విద్య" అని ప్రభుత్వమూ ప్రకటించినా పిల్లలను బడికి పంపటము ఖర్చుతో కూడుకున్న పని. ఆ ఖర్చుతో పాటు మరికొంత కలపి, హెచ్చు ఖర్చు అయినా కొంత మంది తల్లిదండ్రులు ప్రైవేటు బడులకు పంపిస్తున్నారు. అబ్బాయిలు చదువుకొంటే మంచి ఉద్యోగాలలో చేరి తల్లిదండ్రులను పోషిస్తారనే నమ్మకముతో తల్లిదండ్రులు ఉన్నారు. అమ్మాయికి చదువు చెప్పిస్తే, మనకు ఏమిటి లాభము? అని ఆలోచించే తల్లిదండ్రులు ఉన్నారు. ఇలా ఆలోచించే తల్లిదండ్రులు ఉన్నంత కాలము ఆడపిల్లల చదువు వెనుకబడుతుంది. మన దేశములో బీదరికము పోయి, అందరికి తగినంత ఆదాయము ఉంటే, మగ-ఆడ అనే తేడా లేకుండా అందరికి సమానముగా ఉద్యోగాలు వస్తే, అప్పుడు అందరికి చదువు వస్తుంది.

**కులాలూ, మతాలూ ..........**

సెక్యులర్ దేశము మనది. అంటే అన్ని మతాల వారు సమాన హక్కులను అనుభవిస్తారు. కాని చదువు విషయములో హిందువులలో దళితులు (స్కెడ్యూలుడ్ తెగలు, కులాలు), మహమ్మదీయులు, వీరిలో స్త్రీలు, వెనుకబడి ఉన్నారు. చదువు లోను, ఉద్యోగాలను పొందుటలో వీరికి ప్రత్యేక సదుపాయాలను ప్రభుత్వము కలుగచేసింది. వెనుకబడిన కులాల వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంది కాబట్టి, కొన్ని కులాలవారు తమ కులాన్నికూడా "వెనుక బడిన జాతులలో చేర్చాలి" అని డిమాండ్ చేస్తున్నారు. మహమ్మదీయులకు చదువుకొనుటకు, ఉద్యోగాలు సంపాదించుకొనుటకు "రిజర్వేషన్" కల్పిస్తామని ఒక రాజకీయపార్టీవారు (2012లో రాష్ట్రాల ఎలక్షను సందర్భముగా) చెపుతున్నారు. ఇదంతా వోట్లు సంపాదించుకోవటానికి అని మరో రాజకీయ పార్టి వారు చెపుతున్నారు. నిజానికి చదువు లేని జాతులకు, బీదవారికి ఉచితముగా చదువు నేర్పే పద్ధతి కావాలి. అది "స్కాలర్ షిప్స్" రూపములో ఉండాలి. చదువు పూర్తి అయిన తరువాత శక్తి సామర్థ్యాలను బట్టి వారికి తగిన ఉద్యోగాలు ఇవ్వాలి.

**“ఉచిత నిర్బంధ విద్య పిల్లల హక్కు” అనే చట్టము, 2009**

భయం, ఆందోళన, ఒత్తిడి లేకుండా బాలలకు ఉచిత విద్యను అందించటమే చట్టము యొక్క ఉద్దేశము. బెత్తాలను ఉపయోగించకుండా పాఠాలు చెప్పాలి. భయపెట్టకూడదు. సరిగా చదువుట లేదని ప్రమోషను ఇవ్వకుండా అడ్డుపెట్టకూడదు. పిల్లలు పరీక్షలలో 'పాసు' అవటము ముఖ్యము కాదు, కొత్త విషయాలను నేర్చుకోవటము ముఖ్యము. పిల్లలు సరిగా చదివే బాధ్యతను అధ్యాపకులపైన పెట్టింది ఈ శాసనం. ఈ చట్టము అమలులోనికి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా కొంతమంది పిల్లలు బడికి పోకుండా ఇంటి దగ్గరో లేక పోలాలలోనో పని చేస్తున్నారు. పిల్లలు చదువుకోవాలి అని తల్లిదండ్రులకు తెలియాలి. లేకపోతే చట్టరీత్యా శిక్షకు గురికావచ్చును అన్న సంగతి కూడా తెలియచేయాలి.

**బాలికల ప్రాధమిక విద్య కోసము జాతీయ పథకము (NPEGEL)**

బడికి పోని బాలికలను బడికి పంపించటం కష్టమైన పని. అటువంటి బాలికలను ఉద్దేశించి ప్రవేశపెట్టిన పథకమే ఈ "బాలికల ప్రాధమిక విద్య కోసము జాతీయ పథకము." ఎక్కడైతే దళితులు (స్కెడ్యూలుడ్ తెగలు, కులాలు) 5 శాతానికి మించి ఉంటారో ఆయా బ్లాకులలో ఈ పథకాన్ని చేపట్టాలి. చదువులో వెనుకబడిన గ్రామాలలో కూడా ఈపథకాన్ని ప్రవేశపెట్టారు.

బాలికల, బాలుర మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనించే పద్ధతిలో అధ్యాపకులకు శిక్షణ ఇవ్వటం ముఖ్యం. ఆడపిల్లలు బడికి పోవుటకు అవసరమైన బట్టలు (యూనిఫారములు), పుస్తకాలు ఇవ్వటమే కాక, వారు బడికి వెళ్ళుటకు తగిన సదుపాయం కలుగచేయటం అవసరం. ఈ పథకము క్రింద నలభై వేల క్లస్టరు బడులు నెలకొల్పారు. అదనంగా మరో నలభైవేల క్లాసుగదులను నిర్మించారు. ప్రభుత్వము వారి పథకాలలో డబ్బు ఖర్చు గురించి ఆలోచన తప్పించి, ఆ పథకము ఎలా సాధించాలి? అన్న ధ్యాస లేదు. అడవులలో కురిసిన వర్షం పచ్చదనము కోరుకునే నేలకు నీరు చేరుకునే లోపునే ఇంకి పోతుంది. అదే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వము వారు ఇచ్చిన డబ్బును రాష్ట్రాలకు చేరుకోవాలి. ఆ తరువాత జిల్లాలకు రావాలి. జిల్లా నుండి బ్లాకులకు రావాలి. బ్లాకుల నుండి బడులకు రావాలి. నీరు వలె డబ్బు కూడా ఇంత దూరం ప్రయాణం చేస్తే, తరిగి పోతుంది కాని, అవసరమైన బడులకు చేరదు. మామూళ్ళకు అలవాటు పడిన అధికార్లు, ఇదే "మంచి సమయము" అని డబ్బును వెనుకేసుకున్న అధ్యాపకులు, ప్రజాధనాన్ని మింగటానికి అలవాటుపడిన నాయకులు ఉన్నంత కాలం ఏ పథకమైనా ఫలించదు.

**ఎప్పటికైనా అందరికి చదువు రావాలి!**

అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా భారత దేశమును సందర్శించి (2010 ) "ఐక్య రాజ్య సమితి వారి సెక్యురిటి కౌన్సిల్" లో భారతదేశము పెర్మనెంట్ మెంబెర్ గా ఉండాలి అన్నారు. అంటే అమెరికా, రష్యా, బ్రిటను, ఫ్రాన్సు, చైనా దేశాల సరసన సమాన హోదాలో సెక్యురిటి కౌన్సిల్ లో భారత్ కూర్చోవాలి. ఇది కావాలని మనం కోరుకుంటున్నాము. అమెరికా కూడా కోరుకుంటున్నది. సెక్యురిటి కౌన్సిల్ లో కూర్చున్నపుడు ప్రక్కన ఉన్న సీటులో కూర్చున్న వ్యక్తి "మనము చేసిన తీర్మానము మీ దేశములో అందరు చదవగలరా?" అని ప్రశ్నిస్తే ఏమి సమాధానము చెప్పాలి? అందరికి చదవటం, రాయటం రాదని చెప్పగలమా? దేశములో ఉన్న యావన్మందికి చదవటం, రాయటం వచ్చినపుడే మనం ప్రపంచసభలలో తల ఎత్తుకుని నిలబడగలం. అందరికీ చదువు రావాలని భారతప్రభుత్వము ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది. ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. అయినా ఆశించిన ఫలితం దక్కలేదు. కారణాల కోసం మనం వెదుక్కోవలసిన పని లేదు. ప్రభుత్వ పథకాలలో ప్రజలను ప్రభావితులను చేయాలన్న ధ్యాస లేదు. పథకములో మాత్రం ప్రజలకు, మహిళలకు ప్రాతినిధ్యము ఉన్నట్టు రాసినా, డబ్బు ఖర్చు చేసేటప్పుడు ప్రజలను పక్కన పెట్టి, ప్రభుత్వాధికారులకే పట్టం కట్టారు. అవినీతి తాండవిస్తున్న దేశములో ప్రజాహిత కార్యక్రమాలు ఎన్ని పెట్టినా, ఎంత డబ్బు ఖర్చు పెట్టినా కోరుకున్న ఫలితం రాదు. చట్టములో తగిన మార్పులు చేయాలి. "ఎవరైతే పథకాన్ని ఆచరణలో పెట్టరో, ఎవరైతే అవినీతికి పాల్పడి డబ్బును వృధా చేస్తున్నారో, వారికి యావజ్జీవ కర్మాగార శిక్షను విధించాలి" అని చట్టములో మార్పును తీసుకుని రావాలి. ఆడపిల్లలకు చదువు చెప్పిస్తే పెళ్లి అయిన తరువాత అత్తవారి ఇంటికి పోతారు, కాబట్టి వారిపై చేసిన ఖర్చు 'నష్టము' అనుకోరాదు. ఆడపిల్లలకు చదువు వస్తే మొత్తం కుటుంబానికి రక్షణ లభిస్తుంది. మగపిల్లలకు మాత్రమే చదువు వస్తే, ఆ వ్యక్తికే లాభం. తల్లిదండ్రుల మనసులలో మార్పు వచ్చినపుడే ఆడపిల్లలకు చదువు వస్తుంది.

**ఆధారాలు:**


http://www.ekm.kerala.gov.in/education.htm
http://ssa.nic.in/news/girls-education-in-india-achievements-since-independence-press-release-wednesday-january-23-2008
http://www.hindu.com/2011/04/21/stories/2011042156490300.htm
http://www.voanews.com/english/news/US-India-to-Promote-Shared-Vision-of-Peace-Prosperity-106873673.html


---

ఇద్దరు స్నేహితులు పందెం పెట్టుకొని టెన్నిస్ ఆడుతున్నారు. ఆట చివరికొచ్చాక బంతి కనిపించకుండా పోయింది. కాసేపు వెతికాక- "బాల్ లేదు కాబట్టి ఆట క్యాన్సిల్" ఓడిపోయేట్టున్న రాము. "ఇదిగో దొరికింది" తన జేబులో బంతిని పడేసి అరిచాడు సోము.

"బోడి యాభై రూపాయల కోసం నన్ను మోసం చేస్తావా?" "నిజంరా నాకు దొరికింది"

"ఎలా దొరుకుతుంది? నేను దానిమీద నిల్చుంటే?" ( జేమ్స్ బాండ్ Gold Finger సినిమాలో సంఘటన కి తెలుగు రూపం )

# జీవ స్పర్శ

**శారదాపూర్ణ**

భగవంతుడిచ్చిన జీవిత కాలం ఎంతో తెలీదు. తనకి ఎనిమిదవ పడి నడుస్తోంది.ఎవరి గురించిన జ్ఞాపకాల తీవ్రతో అర్థం కావడం లేదు. ఈ స్థితి అనుభూతికి అందకుండా ఉంది. లోపల ఏమిటీ కల్లోలం? ఉప్పెనలా! సముద్రపు పోటులా! హోరు. ఒకటే హోరు!

మున్నంగి స్వామి ఆలయపు మెట్లెప్పుడెక్కేడు తను? ఈ స్వామి మహా సుందరుడు. వేణుగోపాల స్వామి ! ఎంత చక్కటి మూర్తి! ముగ్గిన అరటి పళ్ళ వాసన, కర్పూరం, మరువం, అన్నీ కలగా పులగం. ఒక ప్రశాంతత ఉంది. ఇది దాని వాసనా? గుళ్ళో గచ్చు చల్లన ! చుట్టూ గాలిలో ఉక్కానూ ! దీప నిర్వాణ గంధం పదునుగా లోపలి ప్రపంచాన్ని ప్రక్షాళనం చేస్తున్నట్టుంది. ఎంత ఆశ్చర్యం! తను ఆ ఈశ్వరుణ్ణి వదులు కున్నాడు! కనీసం వదులుకున్నా ననుకున్నాడు ! సామాజిక స్పృహ, ప్రజావాణి, జాబాలి, చార్వాకం అంటూ ఏవేవో ఉద్యమాల వెంట పడ్డాడు. భాగ మయ్యాడు. మూడు దశాబ్దాలు. నాది నాది అనుకున్నవేవీ చెయ్యిజార నంత వరకూ అన్ని నాటకాలూనూ! తన బాపతు చాలా మందున్నారు. చుట్టూ! ఆనాటి మాన్యుడు చలం తనకి ఆదర్శం. మనసులో మెదులుతున్నాయా రోజులు! మహర్షి అయ్యాడు ఆ కవి. ఆశ్రమ జీవితంలో ఆధ్యాత్మిక స్పృహతో జీవిత తత్త్వాన్ని దర్శించ యత్నించాడు చివరి దశలో!

ఈ అవగాహనకి అధ్యయనం కావాలి. చింతన కావాలి. తర్కించాలి. జిజ్ఞాస, ఆలోచన ఈ కురుక్షేత్రమ్లో కొన్ని మార్గాలు. ఈ పద్మ వ్యూహంలో ఇరకాటం పెట్టే కొన్ని మలుపులు. తన బుద్ధి క్షణితమదం పాలైతే తను చిక్కడిపోతాడు. దీనిలో అరలు పొరలు లేవు. సీమలు , కామాలూ లేవు. నిషేధాలు, నిందలు లేవు. ఏమిటో వెళ్ళిపోతోంది మనసు!

" పైయాసి గారూ! తీర్థం" మండుతున్న మనసుని ఎగసం తోసింది ఉలికిపాటు. సన్నగా నొప్పిగా ఉంది లోపల్లోపల! ఎక్కడో తెలియడంలేదు. పూజారి ముక్తి కంఠంలో ఏమీ వినిపించలేదు. వీణ తీగ మీటినట్టుంది ‘ శీతోష్ణ సుఖ దుఃఖేషు సమః సంగ వివర్జితః’ .

సెమ్మదిగా తలెత్తిన తనకి చీకటి పడుతున్న ఆకాశంలో రెండు చందమామల్లా కనిపించేయి పూజారి ముక్తి కళ్ళు. శ్రావణంలో పౌర్ణమి దాటిన చతుర్దశి నాటి చంద్రుడు మనసులోకి వస్తున్నాడు . తప్పదు ‘ మనః షష్టానీంద్రియాణి’ అందుకే ఈ వికారాలన్నీ తనలో! మనసు కూడా ఇంద్రియమేననే విషయం ఇలాంటి క్షణాల్లోనే జ్ఞాపకం వస్తుంది. గీత అందకుండా పోతుంది. కుంకుమ నుదుట అద్దుకుని మెట్లు దిగాడు తను.

బాధ్యతల బరువులు, అభివృద్ధికి అర్థం తెలియని పల్లెటూళ్ళో తన పునర్నివాసం, మనసు చూరుకి అంటిన పేదరికపు భావన , నీరుగారిన ఆశయాలు ఏవీ తన మనసు జోరుని ఆపలేక పోతున్నాయి. నిజానికి అన్నీ నీరస పడాలి. లేదు. బలం పుంజుకుంటున్నాయి. పులుపు తగ్గినట్లు లేదు. తనలో ఇన్నేళ్ళుగా కొండలు కొండలుగా , కుప్పలుగా కరుడు కట్టు కున్న ఆభిజాత్యం ఏమయింది? విజ్ఞ వీగిన ఆత్మ విశ్వాసం ఏమయిపోయింది? ఒకటి మాత్రం తెలుస్తోంది. నిరంకుశంగా మారిన అహంకారం కన్నం పడ్డ కుండలోంచి కారిపోయిన నీరులా మనసు లోంచి జారుకుంటోంది.

తనెన్నో ఊళ్ళు తిరిగేడు. నగరాల్లో చూసేడు. దేశపు ఎల్లలు దాటేడు. ఖండాలూ తిరిగేడు. విచిత్రమైన మనుష్యులెందరెందరితోనో పరిచయం. ఎన్నెన్నో రంగులు! వర్ణాలు! కులాలు! పాదం భూమి మీద పెడితే చాలు. ఇవన్నీ ప్రత్యక్షం. కాషాయం కట్టిన సాధువులూ, ఆధ్యాత్మిక ప్రవచనాలూ, పాత రాగాలని క్రొత్త తీరాలకీ , సరి క్రొత్త మానవ స్వభావాలకీ చేరువ చేస్తున్న కళాకారులూ, కవిత్వాని కాగితాలమీద తెచ్చే వాళ్ళూ తన ప్రయాణంలో తోటి బాటసారులు.

ఉన్నట్టుండి ఆశ్రమ జీవితం కాకుండా సంసార సుఖం కావాలనుకున్న బౌద్ధ భిక్షువు ‘నందుడు’ జ్ఞాపకా వస్తున్నాడేమిటీ? అసలా బౌద్ధమే విచిత్రమైంది. ఈ క్షణంలో తన మనసుకూడా అలాగే ఉంది. స్థిరత్వం లేకుండా మనసు ఇటూ అటూ! ఉన్నట్టుండి బుద్ధ భగవానుడు ప్రత్యక్షమై మాట్లాడు తున్నట్టుంది. ఆ చలానికీ కళ్ళకి కట్టుంటాడు చివరి రోజుల్లో ఈ బుద్ధ భగవానుడు! !

" ............... "

" ఓ నందుడా! ఎందుకు ప్రాపంచిక జీవితం కావాలంటున్నావు? "

" స్వామీ! ఈ అధ్యాత్మిక జీవితం నావల్ల కాదు! మనసు పెరగాలేదు! ముదరాలేదు! నాకొద్దీ ఘోష! అనంద జీవితం కావాలి! శృంగారానుభవం కావాలి."

తనూ వెళ్ళాడు ప్రపంచం వైపు పరుగులు పెట్టే వాళ్ళందరితో! నందుడితో! మాన్య చలంతో! తొడుగుల గుడారాలలోకి! తన ఆలోచనలని పక్కకి నెట్టేసి నందుడు మళ్ళీ వస్తున్నాడు ఆలోచనలలోకి!

"స్వామీ! బావుంది! ఉయ్యాల బ్రతుకు నేనడగలేదే! సంభోగ జీవితం శిక్ష! స్త్రీసుఖం కావాలన్నానే కానీ అది ఆ క్షణం దాటేక బుద్ధికి మబ్బు కమ్మి నట్లుంది ఆచార్యా! అప్సరసలతో సంభోగ జీవిత సుఖం ఇస్తానన్న నీ వాగ్దానం నుంచి నిన్ను విముక్తి చేస్తాను స్వామీ! "

" నువ్వు నాకిచ్చేదీ నేను నీకిచ్చేదీ ఏముందయ్యా? నందుడా! మొదటి అడుగులోనే తబ్బిబ్బయిపోయిన నీకు అప్పుడే భవ పాశం తెగింది. విమోచనం అయింది. అమాయకుడా! "

తను అన్ని కళల్లోనూ వేళ్ళు పట్టేడు. డిగ్రీ లు ఆర్జించేడు. ఇరవై భాషల్లో దిట్ట కాగలిగేడు. తన ఆలోచనలకి భాష్యం చెప్పడం ఈ భాషల వలన కావడం లేదు. సంఘానికి తాను పైయాసి గారు! తనకి తాను? తన అనుభవాలూ, నమ్మకాలూ, విజయాలూ మేధని పదును పెడుతున్నాయే కానీ ఉడుకులు పడుతున్న ఆరాటాన్ని తగ్గించడంలేదు. హోరు పెరుగుతొంది. ఎద రొద!! నివురు రాజుకుంటున్నట్లుంది. సముద్రాలేడు ఏకమైతే ఇలా ఉంటుందా! ఏమో!

"మనః ప్రగ్రహవాన్నరః"! నవ్వు! ఉన్నట్టుండి నవ్వొస్తోందేమిటీ? పెట్టి నవ్వు పుట్టిస్తోంది కఠోపనిషత్తు! ఈ ఉన్మాద స్థితికి కారణం ఏమిటి? అనుభవాల జ్ఞాపకం, జ్ఞాపకాల తీవ్రత మనసులో సర్వత్రా వ్యాపిస్తున్నాయి. ఆషాఢ మాసపు వేసవి గాడ్పుల్లా..ఇనప కార్ఖానాల్లో కరిగి ప్రవహిస్తున్న ఇనప కాలవలా..గరివిడి గనుల్లో చూసేడు తాను! భూమి అట్టడుగునుంచి ఉడికి పొంగులెత్తి జీవ కోటి తేరుకునే లోపల పాయలుగా ప్రవహించి భూమిని బొగ్గు చేస్తున్న లావాలా ....ఏమిటీ ఆలోచనలు?

ఈ పొరలన్నిటినీ తప్పించి దేన్నో తెలుసుకోవా లనుకుంటున్నాడు తను! తాపత్రయం! తను పైకి రావాలి ఈ లోయల్లోంచి! మనసు తేలిక పట్టాలి.

తన మనస్సింత తీవ్రంగా గాఢంగా అనుభవిస్తున్న అనుభూతిని తనెలా బంధించ గలిగింది ప్రతీచి?

" ప్రతీచి...ప్రతీచి... అబ్బా!".. తన నోటి నుంచే వచ్చిందా ఈ సన్నని బలమైన మూలుగు? చెవులకి వినిపించింది! ప్రాణం జివ్వుమంది. ప్రతీచిని కూర్చిన భావనలా! నడక ఆపి ఎంతొ ప్రయత్నంతో తలవంచి భూమ్మీదికి చూసేడు వైయాసి.

" మున్నంగి... ఏదో పైలు రాయి.. అంకేమిటో కనిపించలేదు. పొరలు ..కళ్ళముందు నీటి పొరలు! ఆ రాయేదో బొటన వ్రేలికి తగిలినట్లుంది. పెచ్చగా తడిగా ఉందేమిటి? పాదం పేడక్కుతోంది. ఏదురు దెబ్బ కాబోలు బాగా తగిలింది. జిల జిల మంటోది. చిరుగులు పట్టి దుమ్ముపట్టిన ఉత్తరీయపు అంచుతో కళ్ళ చివర నిలిచిన నీళ్ళని అద్దుకోబోయేడు. ఈ ప్రయత్నంలో చెవిపోగు క్రింద పడింది. చేత్తో తడుము కున్నాడు.

వరిచేల మధ్య కాలవగట్టు మీద వెన్నెల్లో అవేమిటి?.. బంతి పూలా.. చూపు ఆనదేం?..అబ్బో! బంతులు కావు. నూరువరహాలు! బుట్టెడు పైగానే ఉన్నాయి. పొలంగి దిక్కుగా వెళ్ళబోయినట్లున్నారెవరో. చెరువులో నీళ్ళ మధ్య శివాలయం గుర్తొస్తోంది... పూలుకాస్తా వరిచేల పాలు! తనెంతో దూరం రానేలేదు. ఎంతలో ఎంత జరుగుతోంది.

మున్నంగి! గుళ్ళో విగ్రహానికి ముందు భాగం స్వామి వారిది! వెనక భాగం అమ్మ వారిది. ఎవరో ఆ శిల్పి! భగవంతుడికి ఆకారమిచ్చిన అనామకుడు!!

ప్రతీచి చెప్పిన కవి ' మేథావి' మాటలేవో జ్ఞాపకం వస్తున్నాయి.

" The sculptor sits on the Buddha's chest
To etch divinely signs on Souls
"Return of the Ramblor". by pun ' Souls'............"

ఏదో ఘట్టాన్ని గుర్తుచేస్తూ!

పూజారి ముక్తి తన సెంత అభిమానం తో పలకరించేడు! ఎండిన ఎముకల పోగులో ఆర్ద్రత ప్రవహిస్తున్నట్లుంటాడు పూజారి ముక్తి. లోపలికంటుకు పోయిన కడుపు! ముఖంలో రెండు నల్ల గుంటలు! ఆ గుంటల్లో రెండు చందమామలు ! అవి కళ్ళా! కాదు! ఊటలు! అమృతపు బావులు! మళ్ళీ జ్ఞాపకం వస్తోంది. దశాబ్దాల క్రితం సంగతి. ఇన్నేళ్ళుగా ఎప్పుడు తలుచుకున్నా తనని మానవత్వపు అంచులు దాటి కోటి విశ్వాల కావలి తీరాలకి తీసుకెళ్ళగల శక్తి గల అనుభవం అది!! ఎంతో లోతుగా! " ఎక్కడ " అంటే " ఇక్కడ" అని సమాధానం చెప్పలేని చోట వ్యాపించిన జీవుణ్ణి స్పృశించే శక్తి అన్ని భావాలకీ ఉండదు. ఆ భావాలందరిలో పుట్టావు. అందరి వల్లా కానేకాదు!! అది మరి లోక లక్షణం. మరి ప్రతీచి ! తనకెలా సాధ్య పడింది?

జన్మ చేత స్త్రీ కావచ్చు కానీ స్త్రీ జన్మే సర్వం కాదుగా! ఆ శక్తి ఈ వివక్షని దాటింది. ఇదో విచిత్రం. ప్రతీచి భావన తనని కదిలిస్తోంది.

గుండె చప్పుడు వినిపించడం లేదు. గతం వర్తమానం లా అనిపిస్తోంది. కళ్ళూ చెవులూ ఆ సన్నివేశంలో మునిగిపోయేయి.

" మీ తాత గారి పేరేమిటి" ఆరేళ్ళ పాప అడుగుతొంది. భయం శంక వినిపించలేదు. ఆసక్తి ధ్వనించింది తప్ప! మార్దవం, సంస్కారం మరెన్నో వినిపిస్తున్నాయి ఆ కంఠంలో! అవి జీవుడికి సంబంధించినవి. హృదయానికి సంబంధించినవి! " ఏయ్! ..మా నాన్న గారు. తాత కాదు. మానాన్న పేరు వైయాసి" కూతురు పుష్యమి సమాధానం.

" నాకు తెలుసులేం ఊరికే అన్నా! ఊరికే అడిగా .. ఆయన దేవుడని పూజారి తాత చెప్పారులే! నేను ప్రతీచిని.." " దీర్ఘాలు తీస్తూ నవ్వుతూ ! ఈసారి పుష్యమి నవ్వు! తెరలు తెరలుగా చిందులేస్తున్న చిన్న తనపు నవ్వు.... అలసిపోయిన కళ్ళలో నవ్వు. పాలిపోయి చెక్కిళ్ళూ నవ్వేయిసారి!

వర్తమానం అంతా గతం తో అద్వైతపు నవ్వు నవ్వింది !!!

పుష్యమీ ప్రతీచీ అనిపిస్తే కసితీరా నవ్వేస్తూ అనుకుంటే మనసారా ఏడ్చేస్తూ పెరిగిన ముద్దు కుప్పలు.

వెన్న ముద్దలు! వెన్నెల వాకలూనూ! సర్వత్రా వ్యాపించిన జీవ లక్షణానికి సిరులు. పదిహేనేళ్ళు కలిసి బ్రతికేరు. ఒక ప్రాణం రెండు తనువుల్లో! చదువులూ, పరీక్షలూ, కలహాలూ, ప్రయాణాలూ, పెట్టి ప్రేమలూ ...దశలూ మారేయి.

అల్ప విషయాలు మహదానందాన్నిచ్చేవి. కళింగ పట్నం వెళ్ళేం. ఏదో సముద్రం ఉందక్కడ. ఇసంతా తడి. అరిచేతుల్లో ఉప్పనైన తడి. కట్టుకున్న బట్టలు కోసేంతటి తడి! మా మనసుల్లోనూ తడి. సముద్రమంతా తడి !అదే వ్యాపించి ఉండచ్చు!. గవ్వలూ, విరిగిన శంఖాలూ, చందమామలూ ఏరుకున్నాం. నీలం రంగు శంఖం తనకివ్వనందుకు ప్రపంచం బ్రద్దలైనట్లు ఏడ్చింది తన కూతురు.

పరిహారం మరీ చిత్రం. ఆ సాయంత్రం మల్లె ధవనం, కదంబం చెండులో పెద్దముక్క పుష్యమికిచ్చి తాను తేట పడింది ప్రతీచి!

ఆ తేట కళ్ళ వెలుగు ఇప్పటికీ చిమ్ముతున్నట్లనిపిస్తోంది. ఆ వూరి స్వామి మీద, గుడి మీద తమ ముగ్గురికీ నమ్మకం పెరిగింది. అరకు లోయలూ, గరివిడి గనులూ, సింహాచలం కొండలూ తిరిగేం. కలిసి! దూరాలూ.. భారాలూ.. మార్పులూ... పుష్యమి అనారోగ్యం పాలైంది!!!. ఉన్నట్టుండి చెంపదెబ్బలా అనిపించింది. ఎంతగా పెరిగేరు ! పుష్యమికేవో శక్తులున్నయని అన్నారందరూ. అందరిలా తను ఆలోచించదు. ఎందుకనో తెలీదు. పుష్యమితో మాట్లాడితే అవాక్కుగా ఉండవలసినదే! కానీ తనకిగా తన కూతురు భిన్నంగా కానీ విలక్షణంగా కానీ అనిపించలేదేనాడూ!.

కానీ ప్రతీచి..!

" మాష్టారూ! స్త్రీ ఆత్మకి స్త్రీత్వం లేదు. పురుషుడి ఆత్మకి పురుషత్వం లేదు. ఈ వివక్షంతా శరీరానికే కదా..! మరి ఇష్టం అంటే ఏమిటి?.." ఈ సారి నివ్వెఱ తన వంతయింది పన్నెండేళ్ళ ప్రతీచి ప్రశ్నకి!

మరో పదేళ్ళ తర్వాత ఆ వాక్యం కూడా పూర్తయింది." మాష్టారూ! దేహంలో జీవుడున్నాడు కదా! ఆ జీవుళ్ళో మనసుంది కదా! అన్నీ వదిలి ఆత్మతో సంబంధం పెరిగితే ..హృదయ నాడి స్పందన లేని సమాధి స్థితిలో సిద్ధించే వికాసం అవచ్చుగా ప్రేమంటే! ".

గింగురుమంటున్నాయా మాటలు. విపరీత మైన బాధ! 'విపరీతమైన" అనె విశేషణంలో ఎంత పేలవత్వం! గుడి తప్ప చూడని పూజారి ముక్తి, దేశాలు తిరిగినా మనసు మూసుకున్న తను, జిల్లెళ్ళ మూడి అమ్మని చేరిన పుష్యమి, ప్రపంచం వడ బోస్తున్న ప్రతీచీ! అందరిదీ ఒకటే మనస్స్థితి! అంతరంగాల్లో పొంగిపొర్లే విచార ధార!!

ఎవరేమన్నా, అనుకున్నా, ఏం చేసినా మనసులో ఉన్న దానికి మసిపూసి మారేడుకాయ చెయ్యడం తన వల్ల కానే కాదు!.


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

జీవితంలో ఎన్ని ఎదురు దెబ్బలు తిన్నా, ఎంతగా అవమానాల పాలైనా , ఎన్నేళ్ళు దరిద్రం అనుభవించినా , మనసుకి పట్టిన కటిక దౌర్భాగ్యం ఎంతగా ఏడ్పించినా ఒకటి మాత్రం నిజం! ... తాను .. తను తానేదో మహాకార్య నిర్వహణకి ఈ భూమ్మీద పడ్డాడు. ప్రపంచం అంతా కలిసికట్టుగా కాదని అన్నా ఘోషించినా తనలోని అంతర్వాణి మీద తనకి అపారమైన పరిపూర్ణమైన విశ్వాసం ఉంది. ఏమిటవుతోందా నమ్మకానికిప్పుడు? ఒక్కనాటికి తనకంగీకారంకాదీ స్థితి!

బయట పడ్డ మెలా? ...

నన్నే కాకుండా తనలోని జీవుణ్ణి కూడా దుర్భర వేదనకి గురి చేస్తున్న ఈ వేదనెక్కడి నుంచి వస్తోంది?

ఈ అలజడి ఏమిటి? ఇది ఏడుపుకాదు! దు:ఖం కాదు!! మరేమిటో! అర్థం కాకుండా ఉంది.

కర్మ సిద్ధాంతం నమ్ముతాడు తను! పూర్వా పర స్వరూపాలే ప్రతీ క్రియకీ కారణ మంటుంది ప్రతీచి!

అదుగో... మళ్ళీ ప్రతీచి ..తను ఉప్పెనలా వస్తోంది! ఎన్నేళ్ళు గడిచిపోయేయి. ఈ ఊహ తను భరించలేకుండా ఉన్నాడే! గుండె బలహీనమై పోతోందేమిటీ! ఇన్ని దశాబ్దాల జీవితంలో కొన్ని సంఘటనలు తప్ప అన్నీ అల్పమై పోయేయే! ఆ గతం అంతా కూడి వర్తమానంలా తయారవుతోంది భవిష్యత్తనే మాటని జ్ఞాన పరిధిలోంచి చెరిపేస్తూ! దేహం కంపిస్తోంది...! వెన్నులో పోటు! ప్రక్కల్లో పోటూ! గొంతుకంతా డగ్గుత్తిక! ఇది దు:ఖం కానే కాదు! బాధ అసలే కాదు! ఎవడికీ అర్థం కాదు ఇది! అలవి కాని బరువూ గాలికన్నా తేలికా! రెండూ ఒకటై అనుభవానికొస్తున్నాయి!

అనుభవాతీత మైన... అనుభవ వ్యతిరిక్తమైన ... అనూహ్యమానమైన.. విషయ దర్శన వేళ ఇది! ఈసారి గుళ్ళో చేరిన తనలో మహా సంచలనం ఉంది...! అది " నిజం". ఆత్మ బద్ధ మైన నిజం. ఎనభై ఏళ్ళ దేహానికీ, ముడతలకీ, నీరసానికీ ఇల్లయిన శరీరానికీ చెందిన ‘ నిజం’. ఆవేదన, ఆరాటం, విచికిత్స, గవేషణా తన మతి పోగొడుతున్నా తను నిర్వ హించవలసిన ఆ మహా కార్యం ఏమిటో తనకి అంతుపట్టడం లేదు.

ఇక ఆ ఆశాపాశం కూడా లేకుండా పోతుందో ఏమిటో..!!

ఆ అంతర్వాణి మీద విశ్వాసం పోతే ఎలా? ఈ కురుక్షేత్రంలో అంతర్వాణికి ఓటమి వస్తే జీవుడు అబద్ధం కాడూ! అయ్య బాబోయ్! వల్ల కాదు! తను జరగనివ్వడు !

యోగి యోగి కాడానికి ఈ దు:ఖమే కారణమా! ఏమో! ఈ సందేహ సందోహాల ఉద్ధృతం తగ్గాలి.

తనేమిటి?..తనకేముంది?..పాడ లేడు. .. పరవశ పడ గలడు..అభినయించలేడు..అనుభవించగలడు..చిత్రించడం తన వల్ల కాదు. మనసంతా కోటాను కోట్ల చిత్రాలు! తను కవీ కాడే! .. అయ్యో తానేమీ కాడా... !

పైయాసికి పెఠ్ఠిగా దు:ఖం వస్తోంది.

కాదు! ..కాదు! తానల్పుడు కాదు. కానే కాడు! తానొక గొప్ప కార్యం కోసం పుట్టేడు. భావన నిరంతర చింతన తన గుండె చప్పుళ్ళకి నేపథ్యం. తన ఆలోచనల్లో అనుచితం లేదు ముమ్మాటికీ!. అపస్వరం లేదు! అవలయ లేదు! తన ఆత్మ భావానికి పేరులేదు!. ఎవరూ పేరు పెట్ట లేరు! భాషకందేదా ఇది?

అవును! తన లోని శిక్షణ పరమేశ్వరాధీనం. దాని పేరు "ప్రతిభ". అది ప్రతీచిలో ప్రతిఫలిస్తోంది. "ప్రతిభా గరీయసీ.." రాద్ధాంత సిద్ధాంతాలన్నీ పూర్తయ్యేయి. తనకి విముక్తి ఒక్కటే మార్గం..ఊహల చెంపలు చెళ్ళుమన్నాయి!

ఉత్తరాలన్నిటినీ, కాగితాలనన్నీటినీ గుండెల కదుముకున్నాడు పైయాసి.

" విముక్తి మార్గం పట్టేది ఏ ముక్తి కోసం మాష్టారూ! మీద పడుతున్న వయసూ, శరీరాన్ని అలసట పెడుతున్న అనుభవాలూ మన కిస్తున్నదేమిటి? ఈ భౌతిక దేహం ఈ లోక విజ్ఞానం ప్రపంచానికి తెలియని సూక్ష్మాతి సూక్ష్మ మైన ప్రతీ కదలికనీ మహాద్భుతాలుగా చూపగల దంటున్నారీ పాశ్చాత్యులు!!. వీరి పరిజ్ఞానం విస్మయ పరుస్తుంది. కాదనలేని నిస్సహాయత కలిగిస్తుంది. లోపలికి చూడా లంటారు మీరు. రెప్పలార్పలేక పోతున్నాను ఎలా మాష్టారూ!"

....ఆత్మ దర్శనానికి తలుపు తెరు ప్రతీచీ! ఆ మార్గం పట్టు! జీవి ఆనందం అనుభవించేది ఆత్మ సంబంధమైన , మన: పర్యాప్తమైన ఒకానొక ఆర్ద్ర ప్రవృత్తిలో! అదొక విలక్షణమైన దు:ఖం ప్రతీచీ! ఎంతటి మనస్వీ కర్మకి అధీనుడే! " తస్మైనమ: కర్మణే" అంటూ జతగా నమస్కరిద్దాం!.... అటుగా వెళ్ళిపోకు ప్రతీచీ...

" మాష్టారూ! మీరు కరుగుతూ నేను వెలుగుతూ...ఎందుకని? మన జీవితాలని సమీక్షించుకుందాం. జీవితాన్నే ఒక పరిశోధనగా, మహా సాధనగా ముందుకి నడుద్దాం. సౌందర్య భావనని దశలు దాటిద్దాం. సత్య దర్శనం చేసుకుందాం. అనుభవాల ముత్యాలేరుకుందాం. పారిజాతాలేరుతూ మీరూ.. భౌతిక సత్యాలనేరుతూ నేనూ...ధర్మాద్వైతం అనుభవిద్దాం. ...".

పైయాసి కరిగిపోతున్నాడు..! మూడు నెలలు పట్టింది ప్రతీచి ఉత్తరం తనని చేరడానికి. అలసటగా ఉంది! దాహంగా ఉంది. రైలు స్టేషన్ దగ్గరకొచ్చింది. దీప స్థభం దగ్గర నిలబడి కళ్ళు చిట్లించి కాళ్ళ కడ్డం పడ్డ పంచె పట్టుకుని ఆగి మళ్ళ్య ఆ ఉత్తరం చదవ ప్రారంభించేడు పైయాసి. " మాష్టారూ! కాలవ వీధి వసారా ఇంట్లో ఎవరున్నారిప్పుడు? అసలా ఇల్లుందా? ఆ పూరి గాలులు అక్కడ మీ ఊళ్ళో వీస్తున్నాయా! ఈ వాసనలు గుప్పుమంటూంటే మీలో విరక్తి పెయ్యింతలౌతుందని నాకు తెలుసు. నిస్సహాయతలో మునుగుతున్నాను నేనుకూడా మిమ్మల్ని జ్ఞాపకం చేసుకుంటూ!

కళ్ళజోడు, వ్యాస పీఠం, రాట్నం మనకి మిగిల్చి వెళ్ళాడు బాపూ! మీరు నాకేం ఇస్తారూ...?

మీరు ' అహమ్ బ్రహ్మోస్మి' అన్న ప్రత్యయం కలవారు. ఇంతటి మన: పరిపాకం ఎందరికో కానీ రాదు.ఈ దేశంలో మహా మహా శాస్త్రవేత్తలున్నారు.

వారి దారీ మీదారీ ఒకటే! ఆత్మగతం! నదీనాం సాగరో గతి:! భావుకుల మనసులు బహు రమ్యం. పరమమైన శివం అదే! ఆ సంకల్పం నాది! నా జీవితానుభవాలన్నీ ఏనాడో వచ్చి మీకు చెప్తాను. ఇది నా ఆశ! నా ఆత్మ వస్తువు! శివ శక్తు లేకమవడ మంటే ఇదికాదా మాష్టారూ!విధికి జోహారు చెయ్యకతప్పదు. ఎంతటి ఘర్షణ మనకి! నే వచ్చేదాకా ఆగండి మాష్టారూ!! గడప దాటితే నామీదొట్టూ!! ........."

ప్రతీచి నవ్వు పక పకా.. పిల్ల తెమ్మెరకన్నా స్వచ్ఛంగా.. నగ్నంగా.. వినిపిస్తోంది. ఎప్పటిలా!అయ్యయ్యో! వాన జోరు పెరుగుతోంది. చినుకులకి అక్షరాలు అలుక్కుపోతున్నాయి. అపురూపమైన తన ఆత్మ..తన అస్తి తడిస్తే ఎలా? పంచె మడతల్లో కాగితాలు భద్రంగా దాచుకుంటు నడుస్తున్నాడు పైయాసి. చలిగాలికి వణుకొస్తోంది. గుండెల్లో పోటుగా ఉంది. ఏదో అడుగుల చప్పుడు. ఏమిటది? " ముసలితనాన్ని దగ్గరకి రానియ్యకండి.." మళ్ళీ అదే నవ్వు!!

నా దు:ఖంతో అద్వైతం భజించే చారితార్థ్యం ప్రతీచికి మాత్రమే ఉంది. తన ఉత్తరాలూ. తన జీవితం, తనూ తడిసి ముద్దవుతున్నారు. తను వెళ్ళలి. నిజం లోకి! జీవితం లోకి! దుఖం వస్తోంది... పెట్టిగా ఏడుపొస్తోంది...ఇది ఆనందం. పరాకాష్ఠ!! ప్రతీచి తనలో ఉన్న జీవుణ్ణేలుతోంది. ఈ అనుభూతి ఈ జన్మకి సంబంధించింది కాదు. పూర్వ జన్మకి బహు జన్మలకీ సంబంధించింది!!

" ఓ సిద్ధాంతీ! " ప్రతీచి పిలుస్తున్నట్లుంది. తను సిద్ధాంతం.

తను పైయాసిగా వెళ్తున్నాడు... గుడి.. ధ్వజ స్తభం.. వెన్నెల.. పైరుగాలి హోరు.. దుఖం అన్నీ వెళ్తున్నాయి గతం లోకి! పడమటి గాలులు వీస్తున్నాయి తను తూర్పుగా వెళ్తూంటే!......





This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

## అప్పులూ ఆప్తులూ ..

**నిడదవోలు మాలతి**

"హలో అంటే ఐదూ", "హలో కులాసా అంటే పదీ", .. "అఋణ", "కఋణ" .. లాటి వాక్య మరియు పదవిన్నాణంతో ముళ్లపూడి వెంకటరమణగారు ఋణాలనందలహరి అనబడే ఋణవేదం రాసి తెలుగుపాఠకలోకాన్ని శాశ్వతంగా తమకి ఋణగ్రస్తుల్ని చేసేసుకున్నారు. మరింక ఆ అప్పులగురించి మనం రాయలేం. "ఆఋ" యోజనాలదూరంనుండి కూడా ఆయనవేపు కన్నెత్తి చూడలేం.

డబ్బుమాట వచ్చింది కనక చెప్తున్నా. సుమతీశతకం రాసినాయన "అప్పిచ్చువాడు, వైద్యుడు ఎప్పుడు నెడతెగక పారు ఏరును చొప్పడిన వూరు"లోనే వుండమన్నాడు. కానీ అమెరికాలో అలా మనం అప్పిచ్చేవాళ్లని వెతుక్కుంటూ వెళ్లక్కర్లేదు.

అమెరికాలో కూడా వెంకటరమణగారు చెప్పినట్టే "హలో కులాసేయేనా" (How're you today?) అనే మొదలు పెడతారు. కానీ ఆతరవాత మాత్రం పద్ధతిలో తేడా వుంది. ఋణదాతలు వాళ్లకి వాళ్లే మనని వెతుక్కుంటూ వచ్చి, "ఉచ్చుకోండి, ఉచ్చుకోండం"టూ "అమ్మా, బాబూ" అంటూ బతిమాలి, అవసరమయితే కాళ్లో గడ్డమో పట్టుకుని, మరీ అప్పులిచ్చేసి కానలేని ఉచ్చులు తగిలించేస్తారు.. మనం ముచ్చటపడి పుచ్చేసుకుంటాం.

ప్రారంభదశలో రెండువేలు లిమిటు పెడతారు. మనం ఆతీరం చేరకముందే, "అయ్యో మొహమాట పడకండి, మీ అప్పు పరిమితి ఐదువేలకి పెంచేస్తాం" అంటారు ఎంతో పెద్దమనసుతో - వెనకటిరోజుల్లో చూడండి భోజనాలదగ్గర "ఒక్కటేస్తాను బాబూ", "మరో రెండు వెయ్యనా అమ్మ" అంటూ వడ్డించేసేవారు - అలాగన్నమాట. అలా ఇచ్చేవాళ్లు అమితోత్సాహంతో ఇచ్చేస్తుంటే మనం అబ్బ మనస్థాయి ఎంత వేగంగా పెరిగిపోతోందో అనుకుంటూ ఉప్పొంగిపోతాం.


Livingston Pediatrics

You are our top priority!

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

732-246-7171
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

ఆతరవాత దాతలు వడ్డీలకి వడ్డీలు కడతారు. అట్టి శుభసమయంలో మనకి ఏఋణగుణధ్వనులూ వినిపించవు. ... ఇంకా కొంతకాలం అయేక, కొంపలు మునిగేసమయం ఆసన్నంఅయేక చెప్తారు చల్లగా "మీకొంప ముంచేస్తున్నామోచ్" అని. సూక్ష్మంగా ఇదీ అమెరికాలో అతిముఖ్యమైన ఆర్థికసూత్రం.

ఇంతకీ నేను ఇక్కడ చెప్పేది డబ్బప్పు కాదు. ఐడియాలఅప్పు మాత్రమే. కిట్టనివాళ్లు గ్రంథచౌర్యం అంటారనుకోండి. ఆళ్లకేం తెలుసు మన కల్చరు.. నిన్ననే విన్నాను ఏదో నాకథ ఒకటి ఏదో సంకలనంలో వచ్చిందని. అంటే ఆ సంకలనకర్త ఉచితంగా నాపేరుకి "ప్రమో" ఇస్తున్నాట్టే కద. అంచేత వారికి నేనెంతో ఋణపడి వున్నాను అన్నమాటే కద. (అసందర్భంగానే అయినా చెప్పుతున్నా బ్లాగురులందరూ తమ తమ కీబోర్డులలో ఋ ఎక్కడుందో వెతుక్కుని సహృదయంతో వాడుకోవాలి. ఇది మనతెలుగుదనం.)

ఇంతకీ నేను చెప్పబోయేది (హమ్మయ్య అప్పటికొచ్చింది అసలిసయానికి అనకండి మరి.) నా ఐడియాదాతలకి నేను అప్పు చెల్లుపెట్టుకోడంగురించే. మీగూట్లో మీరు ముడుచుక్కూచుంటే మరి కథలెక్కడినించి వస్తాయి అన్నప్రశ్నకి కూడా ఇదే జవాబు.

నేను కుప్పలు తిప్పలుగా రాయడంలేదు, బరువైన, హృదయవిదారకమైన, మహోదగ్రభీకరమైన సాంఘికప్రయోజనం గల, ప్రజలని పట్టి వూపేసే కథలు అసలే రావు నాకు. పోతే నేను రాయగలిగినన్ని కతలు రాయడానికి నాకు వున్న సాడేతీన్ నెట్‌చెలులు సరిపోతారు. .. పోతున్నారు.

మాటవరసకి చూడండి, వైదేహి సూచించకపోతే "కథలఅత్తయ్యగారు" కనిపించేవారు కాదు. సౌమ్య అడక్కపోతే "టెల్గూ టాకు" మాటేలేదు. కొత్తపాళీ కోరకపోతే "దీపాలార్పుదినము" రూపు దిద్దుకొనకపోను. ఇందులో ప్రశాంతిచెయ్యి కూడా వుందని తెలిసి మరింత హుషారొచ్చింది. ఇవి విరివిగా హిట్లందుకున్న సుబ్లాగులు. అంచేత వీరికి నేను అప్పున్నాను. ప్రస్తుతం నా దృష్టి అంతా యీ అప్పు ఎలా తీర్చుకోవడం అన్నదానిమీదే. నిజానికి నా జీవనవేదాంతంలో ముఖ్యభాగం - అప్పు తీసుకోరాదు. అప్పెట్టుకోడం కొంపకి నిప్పెట్టుకోడమే.

అంచేత తీవ్రంగా ఆలోచించేను ఈఅప్పులు తీర్చేసుకునే మార్గాలు. కొన్ని ఐడియాలొచ్చాయి. ఆ వెంటనే నాలో ఋణ, గుణ (-, +) ధ్వనులు చెలరేగేయి. ఇదుగో మీముందు పెట్టేస్తున్నాను. నాకు దాపరికాలు లేవు..

1. ఐడియాప్రదాతని సహరచయితని చెయ్యడం సంగీతకచేరిల్లో వంతపాటగాళ్లలాగా. ఇందులో -

- గుణధ్వని. చిన్నవాళ్లు, వర్ధమాన రచయితలు, వారిని ప్రొత్సహించి నాఔదార్యం లేక హృదయవైశాల్యం (అట్టే లేదులెండి) ప్రకటించుకున్నట్టుంటుంది.

- ఋణధ్వని. వారికే ఎక్కువ నష్టం. ఎందుకంటే. నాహ్యూమరు సకల సజ్జన, నెట్‌జన మనోభిరామం కాదు. అయినా సాధారణంగా నాజోలికెవరూ రారు - అండర్లయింగు ప్రేమచేత, జాలిచేత, సౌజన్యముచేత, సాదరముగా, భయభక్తులతో, వినయమువలన, చిరాకు పడి, ఇంకా పరాకు కారణంగా, .... (నిజం చెప్పొద్దూ, మన సంస్కృతిలో ఇది నాకు చాలా నచ్చిన విషయం.

నేను ఈవర్ధమాన రచయితని (లబ్ధప్రతిష్ఠులు మన్నింతురుగాక) సహరచయితని చేస్తే, వారు పాఠకుల నిరసనలకి ఈజీ టార్గెటు అయిపోయే ప్రమాదం వుంది. నాకు పడాల్సిన అక్షింతలు వాళ్లకి పడతాయి. (పైకి రావలసినవాళ్లని, వస్తున్నవాళ్లని కిందకి దిగలాగడం పంచమహాపాతకాల్లో ఒకటిట.)

2. మనఇళ్లలో "చచ్చి నీకడుపున పుడతాం" అనడం మామూలు.. ప్చ్. ఇందులో

- గుణ - నాకేం తోచడంలేదు.

- ఋణ - లాంగ్ టైం ప్రాజెక్ట్. కాలదోషం పట్టిపోయే ప్రమాదం వుంది. పైగా ఎరేంజి చెయ్యడం కూడా చిక్కే.. ఇంతమందికి అప్పులున్నాను కదా, ఏయింట ముందు పుట్టడం? ఎంతకాలం ఆయింట తిష్ఠ వెయ్యడం? అసలు ఇది అప్పు తీర్చుకోడం ఎలా అవుతుంది ఏవ్యాసానికి ఎన్నిరోజులో ఎలా టాలీ చెయ్యడం?

పైగా పైలోకంలో అకౌంటింగు ఎలా వుందో. అక్కడ ఖాతాలు సరిగ్గా జమ కాకపోతే (మన యాంత్రికలెక్కలు ఎవరెరుగరు కనక)

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

నేను అనవసరంగా ఏ అప్పూ లేనివారి కడుపున పుట్టేనంటే మళ్లీ అంతకంత ఆలస్యం. అంతే కాదు. అసలు ఇప్పుడు నేను ఎవరికి అప్పు తీరుస్తున్నానో నాకు తెలీడం లేదు. పైజన్మలో పాతప్పులు తీరుస్తున్నానో కొత్తవి కూర్చుకుంటున్నానో ఎలా తెలుస్తుంది? ఇవన్నీ అసలు సదరు దాతలకి గుర్తుంటాయన్న హామీ ఏదీ. టూమెనీ క్రొశ్నలు.

3. మడతపేచీ. తరుచూ వూసులాడుకుంటున్నప్పుడు వారికి ఏవో ఐడియాలు ఇచ్చేను.

-- గుణ - నేను ఐడియాలు ఇచ్చేను. పనికొచ్చేవే ఇచ్చేను. నువ్వు వాడుకోపోతే నాతప్పేం లేదు. ఐడియాకి ఐడియా చెల్లు. (ఇవ్వలేదా? ఇచ్చేననుకున్నానే, ఇచ్చేవుంటాను, సరే, ఆదివారం సాయంత్రం ఆరుగంటలకి కనిపించు. ఓగుప్పెడు గుమ్మరించేస్తాను. .... )

-- ఋణ - ఇచ్చిన ఐడియాలు చెత్తగా వున్నాయి. పనికి రాలేదు. అవి వాడుకోడం నన్ను పుట్టించిన బ్రహ్మతరం కూడా కాదు. (ఈవిధంగా స్నేహాలకి ఎసరు కాగల ప్రమాదం వుంది.)

4. ఏంతెలీనట్టు నటించడం

-- గుణ - నాఅంత మంచిది మరి లేదు భువిలో అనిపించుకోడానికి గొప్ప సదవకాశం. ఎవరైనా పని గట్టుకుని, తవ్వి తీసి, ఇది ఫలానావారి ఐడియా అని చెప్పేవరకూ జరుపుకుపోడానికి అత్యుత్తమ సాధనం. తరవాత, అయ్యో అలాగా, నేను చూణ్ణేలేదు స్మీ ... అంటూ దబాయించడానికి వీలు.

-- ఋణ - ఇది హీనం, హీనాతిహీనం, ఇంకా చెప్పాలంటే చెప్పలేనంత హీనం.

5. నారచన అంకితమిచ్చి దాతని కృతిభర్తని చెయ్యడం.

-- గుణ - ఐడియారూపంలో కన్యాశుల్కం పుచ్చుకోడం జరిగిపోయింది కనక వేరే లావాదేవీలు లేవు. చెల్లు పెట్టేసినట్టే.

-- ఋణ - ఏమీలేవు.

ఉపసంహారం. నేను మొదటిసారి ఊసుపోక రాసినప్పుడు ఊసు "పోకే" మొదలుపెట్టేను, రెండో మూడో రాసేక, పాఠకులు చాలా వుత్సాహంగా చదువుతున్నారని తెలిసేక, కాస్త బెదురులాటిది కలిగింది దీన్ని పొడిగించడం ఎలాగా అని.

దరిమిలా అర్థమయిపోయింది నా నెట్చెలుల ఐడియాలు నేను వాడేసుకుంటున్నానని.

అంచేత పైన చెప్పిన పంచరూళ్ల ప్రణాళికలో అత్యుత్తమంగానూ, ఆచరణీయంగానూ కనిపించిన ఐదో సూత్రమే ఎంచుకుని ఈ ప్రణాళికకి అంకురార్పణ చేస్తున్నాను. నాకు ఒకటి కంటే ఎక్కువ ఐడియాలిచ్చిన ఆప్తురాలు **వి. బి. సౌమ్యకి ఊసుపోక నెంబరు 12 అంకితం** చేస్తున్నాను.

అప్పులుండరాదు అన్నరూలు ప్రకారం, పైన చెప్పిన, మిగిలిన ఐడియాదాతలకి కూడా సమయానుకూలంగా ఈ ఊసుపోకలు అంకితం చేస్తాను.

**ఫలశృతి: ఇంకా ఎవరైనా కూడా కన్యాశుల్కంగా ఐడియాలిచ్చి కృతిభర్తలు కావచ్చును. మీ ఐడియా తీసుకుని నేను రాసింతరవాత మాత్రం పిల్లికళ్లూ, పొట్టిజడా అంటూ వంకలు పెట్టడానికి వీల్లేదు. అలా వంకలుపెట్టమని హామీ జతపరచవలెను.**






## నందన

**శ్రీ వేమూరి వెంకట రామనాథం**

క. గడితప్పనట్టు లరుదెం
చెడి నూతన వర్ష లక్ష్మి చిందుల సడిలో
పుడమి నవాభారణమ్ములు
తోడిగినటుల్ మెరసె చివురు తోరణములతో (1)

క. నందన యాగమన మ్మా
సందమ్మున ముంచు బహు జనమ్ముల , నిలయే
నందనము వోలె రూపము
నంద మస్పృణ పుష్ప లతల నవవిభావముతో (2)

క. దినదినము, భారతావని
ననాదిగా మెరసియున్న నయవర్తన గా
లిని రాలు పండుటాకులు
వినోద మనిపించు నేడు, విన్నబడినటుల్ (3)

క. నందన, నీ కాహ్వానము
నందింతును కందఫణితి నతులిత భక్తిన్,
విందవు మాసేలను, నీ
సౌందర్య ఫలమ్ము మా కొసంగవె పేర్మిన్ (4)

క. ఏనాటి దీప్తియో ని
ద్రాణ మ్మయిపోయే భారతావనిలోనన్,
వానకు కొట్టుక పోనటు
గా నాటుము, మార్పు కల్గగా, బీజమ్ముల్ (5)

క. సౌందర్య స్ఫూర్తి నొసం
గందగు నామమ్ము దాల్చి, కాల నిసర్గ
స్యందన చక్రము బోలిన
నందన, స్వాగతము, మా ప్రణామమ్ములివే (6)

**అర్థములు:**

వర్ష=సంవత్సరము
నందనము వోలె=ఇంద్రుని యుద్యానవనము వలె,
మస్పృణ=నున్నని
నయ=మేలైన, విన్నబడు=వివర్ణమగు
కంద ఫణితి=కంద పద్యము వాక్కు,
పేరిమి=అతిశయము, గౌరవము
నిద్రాణమ్ము=నిదురించునది, దీప్తి=వెలుగు
స్ఫూర్తి=తోచుట , నిసర్గ=స్వభావము, స్యందన=రథము
ప్రణామమ్ము=నమస్సు

---


**THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA**

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

## ఓ ఉగాదీ నీకు స్వాగతం

విరబూసిన వేపపూత
పరిచింది తివాచి నీకు
కొకిలమ్మలు కుహూ కుహూలతో
జత కలిసె పండితుల పంచాంగ పఠనం
కవులు పాడిరి కొత్త కవిత లెన్నెన్నో!
ప్రతి ఇంట ఘుమఘుమలతో
చేదు, తీపి, వగరు మేళవించి
తిన్న పచ్చడి గుర్తు చేస్తుంది
జీవన స్మృతులనెన్నో.
గడిచిన నష్టాన్ని మళ్ళీ చేయకు సుమా !

**- దూపాటి శేషుకుమారాచార్యులు**

## ఆనంద'నందనం'

నందన అని పిల్చుకునే ఈ
ఆనంద నందన వనానికి
చందనాగరుధూపములతో
మందమలయమారుతములతో
కదంబ, మందార, మాలతులతో
నీరాజనాలిచ్చి స్వాగతంపలికే శుభవేళ
మీకందరికీ శుభాభినందనలతో, వందనాలు!
మంచిపేరుతో,
మల్లెలగుబాళింపుతో
మామిడిచిగుళ్ళ సౌరభాలతో
కోకిలానిస్వనాలతో
మళ్ళీ మళ్ళీ వచ్చే ఉగాది
ఇంత మంచిపేరుతో మళ్ళీరావాలంటే
పూర్తిగా ఒకసంక్రమణం ఎదురుచూడాలి,
ఇలాంటి తీపి ఉగాదికోసం!

**- శ్యామల కల్లూరి**

---


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

## హౌస్ వైఫ్

శ్యామలాదేవి దశిక




ఏమిటి ? మీకు వంకాయ మసాలా కూర, పెరుగు వడలు తినాలని వుందా?!

అలాగే దానికేం భాగ్యం, వీలుచూసుకుని చేస్తాలెండి.

మీ అందరి కోరికలు తీర్చడానికే కదా నేను వున్నది!

ఇంట్లో వున్నది నలుగురమే అయినా, ఎవరి రుచులు వాళ్ళవి, ఎవరి రూల్స్ వాళ్ళవి.

అమెరికాలో ఇన్నేళ్ళ నుంచి వుంటున్నా ఆంధ్రా ఫుడ్ తప్ప వేరే ఫుడ్ ముట్టుకోరు మీరు.

వరసగా రెండు రోజులు అన్నం తింటే మూడో రోజు " ఐ నీడ్ సంథింగ్ డిఫరెంట్ " అంటాడు వాడు.

ఇక ఆ పిల్లకు ఏ భోజనము అవసరంలేదు. ఎప్పుడంటే అప్పుడు " ఐ వాంట్ ఇడ్లీ, ఐ వాంట్ దోశ, మేక్ సమోసా" అంటుంది!

అడిగినవన్నీ అందరికీ అమరుస్తున్నా నన్ను మెచ్చుకుంటారా అంటే అదీలేదు. అందరూ నామీద పెత్తనం చెలాయించే వారే! తినేటప్పుడు అందరూ లొట్టలేసుకుంటూ తింటారు, కానీ చేస్తున్నప్పుడు మాత్రం తలా ఒకరకంగా అందరూ నామీద విరుచుకు పడతారు.

మీకు నూనె వాసన పడదు.

వాడికి వాసనలు గిట్టవు.

అది చప్పుడు వినిపిస్తే చాలు చిందులేస్తుంది! నూనె వాడకుండా, వాసనలు రాకుండా, చప్పుడు చెయ్యకుండా మీ అందరికి కావాల్సినట్టు వండి వార్చటానికి నేనేమన్నా "దేవదూతనా"?

ఏమన్నా అంటే ఇంట్లోనే కదా వుంటావు, మేము లేనప్పుడు చెయ్యి అంటారు.

అలా అని ఎన్ని పనులు చేయగలను?

ఏమిటీ? ఆప్టరాల్ వంకాయ కూర-వడలు చెయ్యడానికి ఇంత ఉపోద్ఘాతం ఎందుకు అంటారా?

ఎందుకూ అంటే అవసరం వుందికనుక. మీకు తినాలని వున్నా చెయ్యడం కుదరదని చెప్పటానికి!

నాకొడుకు ఇంతకు ముందే చెప్పి వెళ్ళాడు, ఇవ్వాళ వాడి బెస్ట్ ఫ్రెండ్ మార్క్ మనింటికి వస్తున్నాడుట.

అంచేత ఈరోజు వాసనలొచ్చే వంటలు ఏవీ చెయ్యడానికి వీల్లేదని ఆర్డరు వేసి మరీ వెళ్ళాడు!

వాసనల గురించి అంత వర్రీ అయ్యేవాడివి నువ్వే వాళ్ళింటికి వెళ్ళచ్చు కదరా అన్నా!

అలా కుదరదుట! ఇద్దరూ కలిసి మనింట్లో ఏదో మూవీ చూస్తారుట. ఇద్దరూ కష్టపడి సినిమా చూస్తూంటే, నేను వాళ్ళకు ఫ్రెష్ గా వేడివేడిగా నా స్పెషల్ పీజ్జా-గార్లిక్ బ్రెడ్ చేసి పెట్టాలిట! పైగా అంటాడు "మార్క్ వాళ్ళ అమ్మ నీలా ఇంట్లో కూర్చోదు, షి ఈజ్ ఎ వర్కింగ్ మామ్. వుయ్ కెనాట్ ఆస్క్ హర్ టు కుక్ ఫర్ అజ్" అంటూ వినయం వొలక పోసాడు!

ఏమిటీ? సరే రేపు చేసెయ్య మంటారా?

చెప్పాను కదా నాకు అందరూ బాసులే అని!

దానికి ఎల్లుండి నుంచీ ఎగ్జామ్స్, పేపర్స్ గట్రా వున్నాయిట. ఇంట్లో ఎటువంటి చప్పుళ్ళు వినిపించటానికి వీల్లేదని వార్నింగ్ ఇచ్చేసింది! తను మాత్రం పెద్దగా సంగీతం పెట్టచ్చు కానీ, నేను వాక్యుమ్ క్లీనరో, బ్లెండరో ఆన్ చేస్తే చాలు నేరం అన్నట్టు నామీద విరుచుకుపడుతుంది. ఏమన్నా అంటే " నేను వినేది మ్యూజిక్, నువ్వు చేసేది మోత!" అంటూ వాదిస్తుంది .

అక్కడికేదో ఇదొక్కతే చదువుతున్నట్టు పెద్ద బిల్డప్ ఇస్తుంది!




**Asalatha "Asha" Vikuntam**
Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

మనం అందరం చదువుకోలా ?

ఆ మాటకొస్తే యూకేజీ నుంచి యూనివర్సిటీ వరకు నా చదువంతా చప్పుళ్ళ తోనే పూర్తి అయింది. ఇంట్లో చదువుకుంటే తాతయ్య పూజలు--అమ్మ హడావిడి, వరండాలో చదువుకుంటే వీధిలో వెళ్ళే వాహనాలు--అమ్మే వాళ్ళ కేకలు, పైన డాబా మీద చదువుకుంటే మైకులో ఉపన్యాసాలు .....పాటలు ......భజన్లు .........ఇలా ఏదో ఒకటి.

అయినా నాకు ఎప్పుడూ ఫస్ట్ మార్కులే వచ్చేవి!

"నేను యూనివెర్సిటీ ఫస్ట్" అంటే "అందుకేనా ఏ వుద్యోగం చెయ్యకుండా వుట్టినే ఇంట్లో వుంటున్నావు?" అంటూ నన్ను వెక్కిరిస్తుంది! మళ్ళీ తనకు అవసరం అయినప్పుడు మాత్రం "మామ్ ఇ నీడ్ యువర్ హేల్ప్ " అంటూ నా వెంట పడుతుంది!

మగవాళ్ళు తమ ప్రొఫెషన్ లో పైకి రావాలనీ, పిల్లలు ఆరోగ్యంగా – హాయిగా పెరగాలని ఇంటి భాద్యతలు నెత్తి మీద వేసుకుని గృహిణిగా వుండిపోవటానికి నాలాంటి ఆడవాళ్ళు సిద్ధ పడితే, అందరికీ మేము పనికిరాని దద్దమ్మల్లా కనిపిస్తుంటాం!

అహర్నిశలు మీగురించే ఆలోచిస్తూ అందరికీ అన్నీ అమర్చి పెడుతున్నా, ఎప్పుడయినా కాస్త తేడా వస్తే చాలు, వెంటనే "ఇంట్లోనే కదా వుంటావు ఆ మాత్రం చెయ్యలేవా? అని you are just a house wife అని, you don't work you are home all the time" అని తేలిగ్గా అనేస్తారు.

ఈ రోజుల్లో ఇంట్లో వుండే ఆడవాళ్ళంటే అందరికీ చిన్నచూపే. ఇండియాలో కూడా వుద్యోగం చెయ్యని ఆడవాళ్లకు విలువ లేకుండా పోతోంది. ఈమధ్యన ఇండియా వెళ్ళినప్పుడు ఇద్దరు పిల్లలున్న నా కజిన్ అన్నాడు "వూరికినే ఇంట్లో కూర్చునే బదులు వుద్యోగం చెయ్యమని చెబుతున్నా మా ఆవిడకు" అంటూ మాట్లాడాడు! ఆశలు – ఆడంబరాలు ఎక్కువై అందరు గుడ్డిగా పరుగులు పెడుతున్నారనుకుంటే, దీనికి తోడు మీడియా కూడా జనాల్ని పక్క దోవలు పట్టిస్తున్నారు. అసలు గృహిణుల విలువ మీరే కాదు, తోటి ఆడవాళ్ళే గుర్తించటం లేదు.

ఆడవాళ్ళె వుండికూడా ఈ యాంకర్లు వేసే ప్రశ్నలు వింటుంటే నాకు వొంటి మీద కారం రాచుకున్నట్టు వుంటుంది.

మొగుడు - పిల్లలు వున్న ఆవిడను పట్టుకుని మీరు ఏంచేస్తుంటారూ? అని అడుగుతుంది .

ఆవిడ "నేను హౌస్ వైఫ్ ని అండీ" అంటుంది.

వెంటనే ఈ యాంకరు "ఓ ఐతే మీకు బోలెడంత ఖాళీ టైం వుంటుంది! మరి రోజు మీకు కాలక్షేపం ఎలా అవుతుందీ?" అని మరో చచ్చు ప్రశ్న వేస్తుంది.

ఆ మేకప్పులు - మైకులు వదిలేసి ఓ నాలుగు రోజులు ఇల్లు నడిపి చూడమను తెలుస్తుంది ఎంత ఖాళీ టైం వుంటుందో!

ఎవరైనా వుద్యోగం చేసే ఆవిడ ఓ వంటకం చూపిస్తే వెంటనే "వుద్యోగం చేసే మీకు వంట చెయ్యడానికి టైం ఎక్కడ వుంటుందీ?" అని గొప్పగా ప్రశ్నిస్తారు .

ఏం వుద్యోగం చేసే ఆడవాళ్ళు ఇంటికి వచ్చాక పనులు చేసుకోకుండా వుద్యోగాన్ని తింటూ బతికేస్తారా? వెధవ ప్రశ్న కాకపోతేను.

వంటల ప్రోగ్రాం లో వెరైటీ కోసం కాబోలు అప్పుడప్పుడు స్టూడెంట్స్ ని పెడుతూ వుంటారు .

ఒయ్యారాలు వొలకపోస్తు ఈ యాంకరు ఎప్పటిలాగే "నువ్వు ఏం చేస్తుంటావు? " అని అడుగుతుంది .

ఆ పిల్ల కాకి ఏ ఇంటరో, బీకాం అనో అంటుంది!

యాంకరు వెంటనే ఎక్కడ లేని ఆశ్చర్యం నటిస్తూ "స్టూడెంట్ వై వుండి వంట చెయ్యడానికి నీకు టైం ఎక్కడ వుంటుందీ? అయినా ఇంత చిన్న వయసులోనే వంట చెయ్యాలనే ఆలోచన నీ కెలా వచ్చిందీ?" అంటూ ఆ పిల్లను ఆకాశానికి ఎత్తేస్తుంది!

చదువుకునే వాళ్ళు సినిమాలకు షికార్లకు వెళ్ళచ్చు కానీ వంటింట్లోకి వెళ్ళి వంట చెయ్యకూడదా?

పిల్లలకు చదువుతో పాటు వంట చెయ్యగలగటం, ఇల్లు చక్క దిద్దుకోవడం కూడా ముఖ్యం కాదా?ఏదో నాగరికంగా, తెలివిగా మాట్లాడుతున్నాం అని అనుకుంటున్నారే కానీ ముందు తరాల వారికి ఎటువంటి సందేశం ఇస్తున్నాం అని గమనించటం లేదు.

ఈ సంఘం లో ఎవరి స్థానం వారిది, ఎవరి విలువ వారిది.


అవకాశాలు, టెక్నాలజీ పెరిగాయని జీతం ఇచ్చే వుద్యోగాలకే విలువ ఇస్తూ, జీవితపు విలువలనే మర్చిపోతున్నాం. "ఇంటికి

దీపం ఇల్లాలే " అని వూరికే అనలేదు. ఆ దీపం వలెనే మన మొహాలు, జీవితాలు కళ కళ లాడేది!

ఉద్యోగం చెయ్యడానికి కావాల్సిన చదువు చేతిలో వున్నా, ఆ చదువుతో ముందు తన కుటుంబాన్ని తీర్చి దిద్దుకోవాలన్న ఆశయంతో, గృహిణులుగా వుంటున్న ఆడవారిని మెచ్చుకుని అందరూ గౌరవించాలి. ఆ మెచ్చుకోలు ముందుగా తన వాళ్ళ దగ్గర నించే రావాలంటాను. లేకపోతే నా లాంటి వాళ్ళు కూడా రేపటి నించి జీతం ఇచ్చే జాబుల్లో జాయిన్ అయిపోతారు మరి!!

ఏమిటి ఆ పని మాత్రం చెయ్యకు అంటారా!

వంకాయ కూర - వడలు వూరికినే వుత్తిత్తి నే అడిగారా!!!








# Simhadri M Gupta MD

## Board Certified in Neurology since 1998

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations



**కొలను గట్టున**

**కవిత: డా. వైదేహి శశిధర్**

**Photo courtesy: నిడదవోలు మాలతి**

చూపుల గాలాల్ని నిలకడగా నీటిలోకి దింపి
చెట్టు మానుకి అరమోడ్పు కళ్ళతో జేరగిలబడి
రోజంతా కొలను వడ్డునే కూర్చున్నా
పూరేకుల పెదవుల్ని గుండ్రంగా చుట్టి
బుంగ మూతితో గారాలు పోతూ
ఒడ్డుని ఆనుకుని సగం విచ్చిన డాఫడిల్స్
సుతారంగా వెన్నువంచి అన్ని భంగిమలలో
తమ నాట్యాన్ని ప్రదర్శిస్తూ
మురిపెంగా మిడిసిపడే రెల్లుపొదలు
వసంతం వచ్చీ రాగానే ఎండిన కొమ్మల చివర్ల
పచ్చల పతకాలు వ్రేలాడదీస్తూ
పచ్చివాసనల తో పచ్చటి చిగుర్లు
ఉండుండీ నా జుట్టుని చిందర వందర జేస్తూ
కూనిరాగాలు పాడే అల్లరి గాలీ
ఇవన్నీ నా నేస్తాలే.
నాలాగే కొలనులో హృదయాన్ని
పారేసుకున్న నీలాకాశం
నీటి అద్దం లోకి వంగి మెళ్ళో పతకాలని
సరిజేసుకునే చెట్టుకొమ్మలు
కొలను మధ్యలో తాపడం చేసిన రాగి రేకులా
తాపీగా పవళించిన ఒండ్రుమట్టి
నా చూపుల గాలానికి చిత్రంగా చిక్కుకుపోతాయి .
రోజంతా గడచినా
సంధించే చూపులకి
విరబూసే కలలకు అలసటేది?

---

తన రూమ్‌లోకి క్యాలెండర్ కావాలంటూ బజారుకేళ్ళాడు రాము. యజమాని క్యాలెండర్లు చూపిస్తుంటే ప్రతీ దాన్నీ వద్దంటూ.... "ఇంకాస్త మంచిదివ్వండి" అంటున్నాడు. "నీ దృష్టిలో మంచిదంటే ఏంటి? " విసుకుగా అడిగాడు యజమాని.

"అంటే...... స్కూలుకు సెలవులు బాగా ఇచ్చేలా ఎర్రరంగు గళ్ళు ఎక్కువుండాలి" ( అంతర్జాలం నుంచి)

# ప్రవాసాంధ్ర స్త్రీలసాహిత్యము- స్త్రీల రచనలు

(రచయిత్రుల గోష్టి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్లు, జనవరి 27-29, 2012)

- శ్యామల కల్లూరి

ఈ సమావేశంలో నాకు మాట్లాడమని ఇచ్చిన అంశం ప్రవాసాంధ్ర స్త్రీల సాహిత్యము. మొట్టమొదట నామనస్సులోకి ఒక ఆలోచన వచ్చింది, నాకెందుకు ఈ అంశం వచ్చిందా అని ఆలోచిస్తే నాకు తట్టిన సమాధానం ఒకటే- గత ముప్పై సంవత్సరాలుగా నేను దేశరాజధానిలో వుండటమే ఒక ముఖ్యమైన కారణం అయి వుండవచ్చుననిపించింది, ప్రవాసాంధ్రురాలిగా నాకు సంపూర్ణమైన అర్హత వుంది అనుకోవడానికి అవకాశముందిగదామరి. అదే పంథాలో దీనివల్ల నాకువున్న సాధకబాధకాలేమిటోనని ఆలోచిస్తే కొన్ని ముఖ్యమైన విషయాలు మీఅందరికీ మొదట చెప్పితీరవలసినవి వున్నాయి. శంకరాభరణం సినిమాలో ఒకచిన్నవాడు చెప్పినట్టు, వాడికున్నట్టే నాకెన్నో భవసాగరాలున్నాయి. నేను ప్రవాసాంధ్ర రచయిత్రి ననటంకంటే చదువరినవటం మొదటి భవసాగరం. డిల్లీ నగరంలో నాముప్పైమూడేళ్ళ జీవితంలో నాకు అందుబాటులో వున్న తెలుగు సాహిత్యం ఎంత అని ప్రశ్నించుకుంటే, నేను చందాలు కట్టి తెప్పించుకున్న నాలుగైదు పత్రికలు, ఆంధ్రా వచ్చినప్పుడల్లా నేను కావాలనుకుని కొనుక్కువెళ్ళిన పుస్తకాలు. వీటిల్లో నేనస్తమానూ రచయిత్రుల పుస్తకాలే కొనుక్కు వెళ్ళానని చెప్పలేను. అల్లా ఏ చదువరీ తనని తాను సీమితపర్చుకోవటం సాధ్యంకాదు, పరచుకోకూడదు కూడా! రెండవది-ఇప్పుడు పర్యావలోకనం చేసుకుంటే నాకు తెలిసిన, నేను చదివిన స్త్రీల రచనలన్నీ నా యవ్వనపురోజులకి చెందినవే! తర్వాత చదివినవన్నీ ఒక పఠనాసక్తితో చదివినవేకానీ ఏరకమైన విశ్లేషణాత్మక దృక్పథంతో చదివినవికావు. అల్లాగే సాహిత్య అకాడమీ లైబ్రరీలో మెంబర్షిప్పు తీసుకుని అక్కడికి వెళ్ళినప్పుడల్లా నాకు తోచిన, నచ్చిన తెలుగు పుస్తకాలు తెచ్చుకుని అక్కడ కూర్చుని చదవడమో, ఇంటికి తెచ్చుకుని చదవడమో చేసేదాన్ని. మూడవది-అసలా లైబ్రరీ వెళ్ళడమే నాకు నేను చెప్పేపాఠాలకి సంబంధించిన నా రిసెర్చికి సంబంధించిన పుస్తకాలు వెతుక్కోవటానికైనప్పుడు తెలుగు పుస్తకాలు చదవడమంటే ఒక లగ్జరీ అన్నమాటే! అందుకే ప్రవాసాంధ్రుల పుస్తకాలు అందరికీ అందులో ప్రవాసాంధ్రులకి అందుబాటులో వుంటాయని అనుకోవటం సరి అయినది కాదు. అసలు తెలుగు పుస్తకాలకే మొహంవాచి వుంటామని అంటే అతిశయోక్తి కాదు. ఇదే అమెరికా ప్రవాసాంధ్రులనుకోండి వాళ్ళ పుస్తకాలు అమెరికా వాసులకి అందే విధానాలు వాళ్ళు ఏర్పరుచుకోగలిగారు. అంతేకాదు, ఆంధ్రలో కొన్ని పత్రికలు ప్రవాసాంధ్రులకోసం తమ పత్రికలలో కొంత స్థలాన్నో అప్పుడప్పుడప్పుడు మూడొంతుల స్థలాన్నో కూడా కేటాయించటం కద్దు. ఎస్.ఆర్.ఐ లచేత పూర్తిగా పోషింపబడే పత్రికలు కూడా వున్నాయి. తర్వాత చెప్పవలసిన భవసాగరం నాకు డిగ్రీలు ఆంగ్లసాహిత్యంలో వున్నాయి కాని తెలుగు సాహిత్యంలో లేవు. తెలుగు సాహిత్యం పట్ల వల్లమాలిన అభిమానం ఒక్కటే నాకు వున్న ఒకేఒక్క అర్హత, గుర్తింపు అని నేననుకుంటున్నాను. నావుద్యోగరీత్యా నేను చదివితీరవలసిన ఆంగ్లసాహిత్య, ప్రత్యేకించి భారతీయాంగ్ల సాహిత్యానికి, సంబంధించిన రచనలు నాడిల్లీ జీవితంలో నాసమయాన్ని ఎక్కువ తీసుకున్నాయి. దీని వలన నాకు కొన్ని కొత్త దృక్పథాలు ఏర్పడి వాటిని వుపయోగిస్తూ నాఈ వస్తువుని పరిశీలించాలనే ఉత్సాహం ఇప్పుడు మీ ముందు నిలబడే ధైర్యాన్నిచ్చింది.

నేను గమనించినంత మట్టుకు భారతీయాంగ్లసాహిత్యంలో రెండు వర్గాలున్నాయి. స్వంతదేశంలోనే నివసిస్తూ అప్పుడప్పుడు విదేశీగడ్డ మీద తమ గొంతుకలు విప్పటానికి తాపత్రయ పడేవాళ్ళు కొందరైతే మంచి భవిష్యత్తుకోసమనో, పైచదువులకోసమనో, విదేశీ గడ్డమీద జీవనయానాన్ని కొనసాగించేవాళ్ళు కొందరు. భారతీయభాషలలో సాహిత్య సేవ చేసేవారికి ముఖ్యంగా విదేశాలలో వుంటున్నవారికైతే చదువరులు వారి బాషని చదవగలిగినవాళ్ళే. చదువరులు ఎక్కడ వున్నా అమెరికాలో వున్నా, ఆంధ్రాలోవున్నా ఒకటే! అదే ఆంగ్లభాషలో

సృజనాత్మకమైన రచనలు చేసేవారికి అనేక రకాలయిన సంగ్దిగ్ధాలుంటాయి. ఇవన్నీ ఒకరకంగా చెప్పాలంటే మానసిక వ్యవస్థకి సంబంధించినవి. రచయితలకైనా రచయిత్రులకైనా ఈ రచనా సంబంధమైన సంక్షోభాలు దాదాపు ఒకటే అని చెప్పచ్చును. లింగ పరమైన వైవిధ్యాలు, అసమానతలు మినహాయిస్తే! సంస్కృతీ పరంగాకానీ భాష పరంగాకానీ సంక్షోభాలు సందిగ్ధ సందర్భాలు మానవసైజానికి సంబంధించినవి కావటంతో అవి సర్వత్రా ఒకేరకమైన సంఘటనల సన్నివేశాల మీద ఆదారపడి వుంటాయి. ఈనాటి గ్లోబల్ యుగంలో వలస వెళ్ళటాలు, అవసరార్ధమో, అవకాశందొరికో బయటదేశాలలో వుండటం చాలా సర్వ సాధారణమైనవిషయమై నందున ఈ రకమైన సాహిత్యానికొక ప్రత్యేకమైన గుర్తింపు లభించి అనేక విశ్వవిద్యాలయాలలో ఇది పాఠ్యాంశమై వివిధరకాలైన అధ్యయనాలకి కేంద్రంగా మారుతోంది.

ఇప్పుడు సిద్ధాంతపరంగా చూస్తే ఈ సాహిత్యాన్ని పలు దృక్పధాలతో చూడడం జరుగుతోంది. ఆంగ్లభాషలో చెప్పవలసివస్తే ఎక్సైల్ అనీ, డోమిసైలనీ, డయస్పోరా అని రకరకాలై న పదాలు వింటూవుంటాము. తత్సంబధమైన పదాలు ఏసందర్భంలో వాడతాము అని పరిశీలిస్తే ఎక్సైల్ అనే పదం ఏదైనా కారణంచేత బహిష్కరింపబడి స్వదేశానికి వెళ్ళలేని వాళ్ళకి వర్తిస్తుంది. డొమిసైల్డ్ అని అన్నప్పుడు ఏదైనా ఒక విదేశంలో వుండటానికి మనకి తగిన న్యాయబద్ధమైన చట్టబద్ధమైన అంగీకారం లభిస్తే మనం డొమిసైల్డ్ అనిపించుకుంటాం. ఇంక డయస్పోరా అని అనటం ఒక మానసిక అవస్థకి సంబందించినది. విదేశాలలో వుంటూ ఏవిధమైన రాజకీయ అస్థిరత వలనగానీ మరేరకమైన సంక్షోభంవలనగానీ స్వదేశానికి వెళ్ళలేని పరిస్థితి వున్నా, వెళ్ళటానికి సంసిద్ధంగాలేకపోయినప్పుడో మనస్సుని మాతృదేశపు బంధాలు అనుబంధాలు మనం వదిలివచ్చిన ఆచారవ్యవహారాలు, మనకి లేకుండా పోయాయనిపించే సంస్కృతీవారసత్వాలు వెంటాడే సందర్భాలలో రచయితలు/యిత్రులు వీటిగురించి వ్రాసుకుని తమకి తమ తర్వాత తరంవాళ్ళకి దేశసంస్కృతీవాసనలని అనుభవైకవైద్యం చేస్తారు. దీనికి సరిఅయిన వుదాహరణ చెప్పాలంటే మాతృగడ్డ నుంచి పూర్తిగా వంచితులైన పాలస్తీనియన్లు. మనంఇండియాలో మాట్లాడుకునే వలస ప్రవాసం కొంచెం భిన్నమైన సందర్భాలకి చెందినవి. ఇక్కడ ఎవరైనా మాతృగడ్డకి దూరమైనారంటే వారి స్వంత నిర్ణయం వలన దూరమైనారేగానీ వారిని దేశాంతరం వెళ్ళమని శాసించిన పరిస్థితులేమీలేవనే చెప్పాలి. మరింత గొప్ప ఉద్యోగావకాశమనో, ఇంకెంతో ఆర్థిక లాభముందనో పరిశోధనకి అనువైన వాతావరణముందనో ఎంతోమంది విదేశాలకి వెళ్తున్నారు. అల్లా వెళ్ళినప్పుడు క్రొత్తగా తెరుచుకున్న అవకాశాల ద్వారాలు మరే విషయంమీద కేంద్రీకరించటానికి అవకాశాన్నివ్వవు. అక్కడే కొంతకాలం అంటే ఒక దశాబ్దం పాటు పని చేసేక మాతృభాష, మాతృదేశపు సంస్కృతీ సాంప్రదాయాలు గుర్తుకు రావటం మొదలవటమేకాక వాళ్ళు కోల్పోయినదేనినో కోరుకుంటూ రచనలు సాగించటం మొదలు పెట్టారు. వీరంతా మొదటి తరం రచయితలు. మళ్ళీ రచయిత్రులకొస్తే పరిస్థితులు మళ్ళీ వేరు. స్త్రీలలో చాలమంది గృహిణులుగా విదేశాలకి వెళ్ళినవారే. ఉద్యోగం కోసం ఉదరపోషణార్ధం విదేశాలకెళ్ళే స్త్రీలు తమ మాతృభాషలో రచనలు కొనసాగించిన వారెవ్వరు అప్పుడూ ఇప్పుడుకూడా అంతగాలేరు. పరిశోధనకోసం ఎవరైనా వెళ్ళినా వాళ్ళు రచనలు చెయ్యాలనే ఉత్సాహంఉన్నవాళ్ళు కాదు. తక్కిన వారందరూ ఆధారపడిన వీసా కేటగిరిలో బయటదేశాలకు వెళ్ళిన స్త్రీలు. ఇంట్లోనే వుండో రచనావ్యసంగం చేస్తూ భాషప్రావిణ్యంతో వస్తువైవిధ్యమంతగాలేని విదేశాంధ్ర రచయిత్రులు ఈనాడెంత మందో వున్నారు. వీరు సంస్కృతుల మధ్య వంతెనలు కడుతున్నారనడంకంటే తరాలమధ్య వంతెనలు కడ్తున్నారనటం ఎక్కువ సమంజసం.

భారతీయాంగ్ల రచయితలకున్నట్టు వీరెవ్వరికి సంక్లిష్టమైన ఐడెంటిటీ సమస్యలు కథావస్తువులు కావు. బయటఎవరన్నా వుంటే తానెవర్ని అని ప్రశ్నించుకుంటే మొదటగా స్పురించే సమాధానం భారతీయుణ్ణనే విషయం అయితే ఇదిక్కడితో ఆగిపోదు తెలుగు వాడనో తమిళుడనో, కాష్మిరీ అనో, పంజాబీఅనో మళయాళీఅనో ఎదో ఒక భాషాగతమైన గుర్తింపు ప్రతిఒక్కళ్ళకీ వుంటుంది. తర్వాత ఉత్తర భారతమా, దక్షిణ భారతమా, తూర్పు తీరవాసులా పశ్చిమాన వున్న గుజరాత్ కఛ్ ప్రాంతాలకి చెందినవారా అనేది మరో గుర్తింపు. ఎక్కడ వారైతే ఆప్రాంతపు సంస్కృతులు ఆచారవ్యవహారాలు ఒక ప్రత్యేక గుర్తింపు నిస్తాయి. ( తరువాయి వచ్చే సంచికలో)

# SIDDHENDRA
KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time